Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 328 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 03 మే 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



2లో..

## భూములిచ్చినరైతుల త్యాగాలు మరువలేనివి

లాఠీదెబ్బలు..కేసులను ఎదుర్కొని నిలిచారు

మీరిచ్చింది భూమి కాదు...రాష్ట్రానికి భవిష్యత్

వారి కష్టనష్టాలను గుర్తు పెట్టుకుని అమరావతి నిర్మాణం

గుండెల్లో బాధ పెట్టుకుని వచ్చిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు

అమరావతి పునర్నిర్మాణ సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



2లో..

## మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

వంద పాకిస్తాన్‌లు వచ్చినా ఏమీ చేయలేవు

అమరావతి సభలో లోకేశ్ ఉద్వేగపూరిత ప్రసంగం

# చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది



స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం

అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి

60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు

ఇవన్నీ ఎపి ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు

అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది

చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట

అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ

అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం

2లో..



## చరిత్రలో లిఖించదగ్గ పునర్నిర్మాణ రోజు

గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది

అధికారం చేపట్టాక..అంధకారం నుంచి పట్టాలకెక్కిస్తున్నాం

డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

రైతుల త్యాగాలు..వారి ఉద్యమాలు చారిత్రాత్మకం

మోడీ డైనమిక్ లీడర్‌షిప్‌తో ఐదోస్థానానికి దేశ ఆర్థిక వ్యవస్థ

అమరావతి పునర్నిర్మాణ సభలో సిఎం చంద్రబాబు

2లో..

## మీకో రహస్యం చెబుతా: ప్రధాని మోడీ



మీకో రహస్యం చెబుతానంటూ ప్రధాని మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ప్రశంసల వర్షం కురిపించారు. తనను టెక్నాలజీకి ఆద్యుడిగా ఇప్పుడు చంద్రబాబు చెబుతున్నారని, కానీ అది నిజం కాదని తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు హైదరాబాద్‌లో టెక్నాలజీతో దూసుకుపోతున్నారని, నాడు తాను..ఆయనను అనుసరించడానికి ప్రత్యేకంగా ఒక అధికారిని పెట్టుకున్నానని మోడీ అమరావతి సభ సాక్షిగా చెప్పారు. టెక్నాలజీ అంటే చంద్రబాబు అని..ఆయననుచూసే తాను నేర్చుకున్నానని, ఇప్పుడు దాన్ని అమలు చేస్తున్నానని చెప్పారు. ఏవైనా పెద్ద పెద్ద పనులు చేయాలంటే చంద్రబాబు వల్లే అవుతుందని, ఆయన చాలా అద్భుతంగా చేస్తారని ప్రశంసించారు. చంద్రబాబు, పవన్‌ల వల్లే రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని, మనమే చేస్తాం...మనమే చేయాలని ప్రధాని వారిద్దరిని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలతో చంద్రబాబు, పవన్‌లు ఖుషీ ఖుషీ అయ్యారు. ఎప్పుడూ లేనిది..ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రధాని పదే పదే ప్రశంసల వర్షం కురిపించారు. ప్రధాని ప్రశంసలకు చంద్రబాబు ఆనందభరితులయ్యారు. ప్రధాని ప్రశంసినప్పుడల్లా చంద్రబాబు సంతోషంతో చిరునవ్వులు చిందించారు. అత్యంత హుత్సాహభరిత వాతావరణంలో ప్రధాని సభ జరిగింది. అప్పుడప్పుడు తెలుగులో మాట్లాడుతూ ప్రధాని మోడీ సభికులను ఉత్సాహపరిచారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అనువాదం అద్భుతంగా సాగింది. అమరావతి నిర్మాణంలో తన వంతు పాత్రపోషిస్తానని, దేశ అభివృద్ధిలో ఆంధ్రా అభివృద్ధి మరింతగా ఉంటుందంటూ..ప్రధాని భరోసా ఇచ్చారు.

అమరావతి ఒక నగరం కాదని, అదొక శక్తి అని, అది ఆంధ్రప్రదేశ్‌ను ఆధునికశక్తిగా మారుస్తుందని ఆయన అన్నారు. అమరావతి ఇంద్రలోక నగరమని, ఇప్పుడా నగరమే ఆంధ్రుల రాజధాని అయిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక దుష్టగ్రహాలన్నీ పారిపోయాయన్నారు. కూటమి ఆంధ్రా అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని మోడీ హామీ ఇచ్చారు.

## నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్




2లో..

భూసేకరణలో ఆలస్యంతో పనుల్లో జాప్యం

అధికారులను మందలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

# చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

అమరావతి: ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ- అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది.



ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు- అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు- అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జులు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు- సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ-మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది.

దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై కేంద్రమంత్రులు వర్మ, చంద్రశేఖర్, రామ్మోమన్ నాయుడు, గవర్నర్ నజీబ్, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్,మంత్రులు లోకేశ్, కేశవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

హైదరాబాద్:కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం

గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు బిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటు-ంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు- ఉభయ సభలు ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

## దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



హైదరాబాద్: తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులకు దోస్త్ నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణ రెడ్డి , కళాశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన సంయుక్తంగా డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ దోస్త్ 2025-26 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీంతో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు మార్గం సుగమం కానుంది. ఈ సందర్భంగా చైర్మన్ బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి మూడు విడతల్లో అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల కోసం ఈ నెల 3వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తర్వాత, ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులను ఈ సమయంలో ఎంచుకోవచ్చు. మొదటి దశ సీట్ల కేటాయింపు మే 29న జరుగుతుంది. ఇక, మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 1057 డిగ్రీ కళాశాలలు ఉండగా, వీటిలో 987 కళాశాలలు దోస్త్ పరిధిలోకి వస్తాయి. మిగిలిన 70 కళాశాలలు ఈ పక్రియలో పాల్గొనవు. ఈసారి ప్రవేశాల పక్రియలో బకెట్ సిస్టమ్ ఉంటు-ందని చైర్మన్ తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయి. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో మొత్తం 4,67,456 సీట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం


తిరువనంతపురం: కాంగ్రెస్ నేత శశిథరూర్ కేరళలో ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిపై మోడీ సెటైర్లు వేసారు. ఇది చూసి కొందరికి నిద్రపట్టదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం కేరళలో పర్యటించారు. తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హాజరయ్యారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చూసి కొందరికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు. ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయిందని మోదీ చమత్కరించారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. దిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించానని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ అధినాయత్వంతో శశిథరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా థరూర్ తన

సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ మధ్య ఓ కేంద్ర మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం మొదలైంది. ఇక, భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిణామాల వేళ ఆయన మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశమైంది.

తిరువనంతపురం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన శశి థరూర్ గురించి ప్రధాని నేరుగా ప్రస్తావించడం అరుదైన విషయమని చెప్పవచ్చు. అంతేకాదు ఇప్పుడు శశి థరూర్ బీజేపీలో చేరారా అనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు కేరళలోని కాంగ్రెస్ పార్టీలో థరూర్ స్థానం గురించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో వచ్చాయి. ఇదే సమయంలో థరూర్ తన వ్యక్తిగత ఇమేజ్‌ను పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి వేరుగా ప్రాజెక్ట్ చేస్తున్నారనే అభిప్రాయం బలంగా వినవడుతోంది.

## చరిత్రలో లిఖించదగ్గ పునర్నిర్మాణ రోజు

అమరావతి: అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం జరిగిన రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలు రాజధాని పనులు ఆగిపోయాయని, విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని పున:ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ' ఈ రోజు చాలా గొప్ప రోజు. చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు. ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ గారు శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాలు విధ్వంసం జరిగింది. పనులు నిలిచిపోయాయి. మళ్లీ ప్రధాని మోదీ గారే పున:ప్రారంభం చేస్తున్నారంటే.. దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని అన్నారు. ఉగ్రవాదం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. ' ముందుగా మీ అందరికీ ఓ విషయం చెప్పాలి. గతంలో మోదీ గారిని ఎప్పుడు కలిసినా.. చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. కానీ, మొన్న అమరావతి కార్యక్రమానికి పిలవడానికి వెళ్లాను. ఆ మీటింగ్ చాలా గంభీరంగా సాగింది. దీనికి కారణం.. ' నా దేశ ప్రజలు ఉగ్రవాదుల దాడిలో చనిపోయారు' అన్న ఆవేదన మోదీ గారిలో చూశాను. ఈ సందర్భంగా మీ అందరి తరపునా ఆయనకు నేనో విజ్ఞప్తి చేస్తున్నాను. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి మోదీ, కేంద్రం తీసుకునే నిర్ణయాలకు మేము అండగా ఉంటాం' స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వం గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ' రైట్ -టైం .. రైట్ లీడర్ ఫర్ ది నేషన్.. దట్ ఈజ్.. నరేంద్ర మోదీజీ. చాలా దృఢమైన నాయకుడు.. బ్యాలెన్స్ కలిగిన నాయకుడు. ప్రపంచం నలుమూలలా ఉన్న ప్రజలందరూ మోదీ నాయకత్వాన్ని మెచ్చుకుంటున్నారు. నరేంద్ర మోదీ తన 11 ఏళ్ల పాలనలో ప్రపంచ ఎకానమీలో దేశాన్ని 10 స్థానం నుంచి 5వ స్థానానికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం జపాన్‌ను వెనక్కు నెట్టి 4వ స్థానంలోకి రాబోతోందని అన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం అంటూ ప్రజలను ఉత్తేజితులను చేయగా మోడీ కూడా వంత కలిపారు. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు. ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే.. గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం అని ప్రశంసించారు. గత ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. మోదీపై నమ్మకం, తెదేపా, జనసేన కలిసి పనిచేస్తే రాష్ట్రం మొత్తం తిరగబడింది. 93శాతం హిట్‌రేట్ వచ్చింది. మేం అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరం. ఏం చేయాలో తెలియని



పరిస్థితి. నేను నాలుగోసారి సీఎం.. కానీ, ఎటు- చూసినా అగాథమే. అలాంటి సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్రం, వ్యక్తిగతంగా ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారు. ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నాం. వెంటిలేటర్ నుంచి బయటకు వచ్చాం.. ఇంకా కొన్నిరోజుల పాటు- సహకారం వస్తే ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని రూపకల్పన చేస్తామని హామీ ఇస్తున్నా అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఎపిని అగ్రగామిగా నిలుపుతామని అన్నారు. అమరావతి కోసం రైతులు వీరోచితంగా పోరాడారు.

మీ పోరాటం వల్లే అమరావతి పునః ప్రారంభమైంది. ఇది మీ అందరి విజయం. బాధలు, అవమానాలు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైళ్లకు వెళ్లారు. అయినా వెనకడుగు వేయలేదు.. హ్యాట్సాఫ్. ఇలాంటి ఉద్యమాన్ని నా చరిత్రలో ఎన్నడూ చూడలేదు. మళ్లీ చూస్తానని కూడా నమ్మకంలేదు. అలాంటి ఉద్యమం చేసిన ఉద్యమకారు లందరికీ సెల్యూట్ చేస్తున్నా. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది. పది నెలల్లో సవాళ్లను అధిగమించి కేంద్రం సహకారం, మోదీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాన్ని పట్టాలెక్కించాం. ఐదు కోట్ల మంది ప్రజలు నా రాజధాని అమరావతి అని చెప్పుకొనేలా నిర్మిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

## తారెత్తిస్తున్న ఎండలు బయటకు రావడానికే జంకు

నిజామాబాద్: జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్‌ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం ఎనిమిది దాటితేనే ఎండలు భగ్గుమంటున్నాయి.. నాలుగు రోజులుగా భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు.. పది దాటితే బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. దీంతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ ప్రధాన రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. మున్ముందు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. రోజంతా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో సాయంత్రం 6 గంటల వరకు వేడి గాలులు వీస్తున్నాయి. సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ముఖ్యంగా వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుండడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్నం

నిర్మానుష్యంగా మారుతున్నాయి. అనునిత్యం రద్దీగా ఉండే టవర్‌సర్కిల్‌తో పాటు, ఇతర ప్రాంతాలు వెలవెలబోతున్నాయి.

## భూములిచ్చినరైతలు త్యాగాలు మరువలేనివి

అమరావతి: రాజధాని నిర్మాణానికి 34000 ఎకరాలు ఇచ్చిన 29 వేల పైచిలుకు రైతులుకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ నమస్కారాలు తెలిపారు. అమరావతి రైతులు ఐదు సంవత్సరాలుగా నలిగిపోయారని.. రోడ్ల మీదకు వచ్చి, ముల్లకంచెలపై కూర్చొని, పోలీసులు లాఠీ దెబ్బలు తిని, కేసులు పెట్టించుకున్నారని గుర్తు చేశారు. 2000 రైతుల ప్రాణాలు కోల్పోయాయని చెప్పారు. రైతులు నలిగి బాధపడి, తమ కన్నీళ్లు తుడిచేవారు ఉన్నారా? అని చాలామంది మహిళలు రైతులు ఆ రోజుల్లో తను అడిగిన సన్నివేశాన్ని గుర్తు చేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలుస్తుందా? అని రైతులు అడిగినట్లు తెలిపారు. మోడీకి ఏదీ ఉండదని.. అమరావతి శాశ్వత రాజధాని అని మోడీ నమ్మారని ఆరోజు చెప్పినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మరోసారి మోడీ చేతుల మీదుగా రాజధాని నిర్మాణం పున ప్రారంభం జరుగుతుందన్నారు. 5 కోట్ల మంది ప్రజలకు సంబంధించి ఈ రాజధాని ఒక హబ్ లాంటిదని, ఓ ఇల్లు లాంటిదన్నారు. రైతులు పడ్డ బాధలను గుర్తు చేసిన డిప్యూటీ- సీఎం వపన్ కళ్యాణ్ నాటి రోజులను గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు నా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. గత ఐదేళ్లలో మీరు పడ్డ బాధలు, మీరు తిన్న లాఠీ దెబ్బలు, మీరు అనుభవించిన అవస్థలు అన్ని మా మనసులో ఉన్నాయి. దివ్యాంగులను కూడా లాఠీతో కొట్టడం, నా గుండెల్లో ఇప్పటి వరకు ఇలాగే ఉంది. ఆ బాధను నేను మర్చిపోలేను. దీనికి సజీవ సాక్షి నేడు ఈ అమరావతి రాజధాని పునః ప్రారంభం. ఆరోజు మహిళలు విద్యార్థులు చేసిన పోరాటాల త్యాగానికి జవాబుదారీ తరంగా ఉంటాం. అమరావతి మహిళా రైతుల పాత్ర ప్రత్యేకమైనద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. అమరావతి రైతులు గత ఐదేళ్లు పోరాడారని.. అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని మాటిచ్చాం.. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచి పెట్టేసింది.. అమరావతి రైతులు ధర్మ యుద్ధంలో గెలిచారు.. అమరావతి ప్రపంచస్థాయి రాజధానికి మారుతుంది.. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధాని మోడీ అమరావతి పునఃనిర్మాణ సభకు వచ్చారు.. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలో ఉండటంతో వేగంగా అభివృద్ధి జరుగుతుంది.. మ్యాచింగ్ గ్రాంట్లు- కూడా ఇవ్వని కారణంగా గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడింది.. 20 ఏళ్ల ముందే భవిష్యత్‌ను ఊహించి ప్రణాళికతో ముందుకు వెళ్ల గల నేత చంద్రబాబు. అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీకి రాష్ట్ర ప్రజల తరపున నమస్కారాలు తెలియచేశారు. ప్రస్తుతం దేశంలో కీలక పరిస్థితులు

నెలకొన్న తరుణంలో ఎంతో బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రధాని అమరావతికి రావడం చాలా సంతోషకరమని పవన్ అన్నారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడితో నిబ్బరంగా ఉన్న ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ బలాన్ని ప్రసాదించాలని పవన్ కళ్యాణ్ ప్రార్థించారు. దేశంలో ఉగ్రదాడి అనంతరం క్లిష్ట పరిస్థితుల్లో కూడా.. ప్రధాని మోదీ మన కోసం అమరావతికి వచ్చారని పవన్ గుర్తు చేశారు. ఏపీపై మోదీ నిబద్ధతకు ఇదే నిదర్శనమని పవన్ స్పష్టం చేశారు.

## మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదలైంది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... పహల్గాం దాడిలో అమరులైన టూరిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదిక మీద నుంచి పాకిస్థానీయులను గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలకి దేశం మొత్తం అండగా నిలుస్తుంది. పాకిస్థాన్ గీత దాటింది. అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు.. 100 పాకిస్తాన్ లో వచ్చినా.. భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. 100 పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే.. ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైలే నమో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. సింహం ముందు ఆటలాడకూడదు. ఆడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. మన ప్రధాని మోడీ కొట్టే దెబ్బకి ప్రపంచ మ్యాప్ లోనే పాకిస్థాన్ కనుమరుగైపోతుంది. ఈరోజు పాకిస్థాన్ ఆర్మీలో పని చేసే వాళ్ళు కొంత మంది రాజీనామా చేశారు. కొంతమంది సెలవు పెట్టి పోయారు. అది మన మోడీ పవర్ అంటే.. మన ప్రధాని దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని మంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం

## అమరావతి అద్భుత నగరం కావాలి !

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగాకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లూ కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఎపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడింది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఎపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్ధిలో పెనవేసుకు పోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది. విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారుతాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్యా, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టి పోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఎపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్÷–కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది. అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్క్‌లు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదుపాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు. తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఎపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతందనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.

# గంగమ్మ జాతర ఘనంగా నిర్వహిద్దాం.





### భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం - కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, మే 02.**

ఎంతో ప్రాశస్త్యం కలిగిన తిరుపతి తాతయ్యగుంట గంగ జాతరను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది, ప్రజలు అందరూ కలసి కట్టుగా కృషి చేయాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. ఈ నెల ఆరు నుండి జరగనున్న గంగమ్మ జాతర నేపథ్యంలో గురువారం ఆలయంలో చేయాల్సిన ఏర్పాట్లను మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య నగరపాలక సంస్థ, తుడా, ఆలయ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరకు ఎంతో ప్రాశస్త్యం ఉందని అన్నారు. అటువంటి జాతరను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు అందరూ తమవంతు కృషి చేయాలని అన్నారు. గంగమ్మ ను ముఖ్యమంత్రులు, పెద్ద పెద్ద అధికారులు దర్శించుకుని సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారని అన్నారు. ఈ యేడు కూడా అందరూ కలసి కట్టుగా జాతరను ఘనంగా నిర్వహిద్దామని అన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ జాతర వైశిష్ట్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి అధికారి, సిబ్బంది అన్ని ఏర్పాట్లు పక్కగా చేసేందుకు సహకరించాలని అన్నారు. ముఖ్యంగా భక్తులకు అవసరమైన త్రాగునీరు, పారిశుద్ధ్యం పై అధికారులు ఎక్కువ దృష్టి సారించాలని అన్నారు. నగరపాలక సంస్థ, తుడా, టిటిడి చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించి పక్కగా చేయాలని

అన్నారు. భక్తులకు మరుగుదొడ్లు, క్యూ లైన్లు ఉండేలా చూడాలని అన్నారు. ఏర్పాట్లలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆలయ ఈ.వో.జయకుమార్, నగరపాలక సంస్థ, తుడా సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, మునిసిపల్ ఇంజినీర్ తులసుకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, టిటిడి, తుడా, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొణిదెల జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో క్రీడా వేసవి శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం.







**నందికొట్కూర్ మే 2 ఉత్తేజిత ప్రతినిధి**

నందికొట్కూరు మండలంలోని కొణిదెల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రామ సర్పంచ్ కొంగర నవీన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి చేతుల మీదుగా క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల ఫీజికల్ డైరెక్టర్ స్వామిదాస్ రవికుమార్ పర్యవేక్షణలో పగిద్యాల స్టేడియం కోచ్ విక్రమ్ శిక్షణా తరగతులు నిర్వహించడం క్రీడాకారులు మంచి మెళకువలు నేర్చుకుంటారని అభినందించారు ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో విద్యార్థులు ఎక్కువగా మొబైల్ ఫోన్ తో తమ సమయం వృథా చేసుకుంటూ ఉన్నారని నెల రోజులు జరిగే ఈ క్రీడా శిక్షణలో అందరూ పాల్గొనాలని తెలిపారు విద్యార్థుల మానసిక శారీరక ఆరోగ్యం కోసం క్రీడలు అవసరమని శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే మానసిక స్థితి బాగుంటుంది అని తెలిపారు గ్రామ సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ క్రీడాకారులు

తయారు కావడానికి ఇలాంటి శిక్షణ అవసరమని తెలిపారు క్రీడాకారులకు ఉన్నత విద్యలో రిజర్వేషన్లు వుంటాయని భవిష్యత్ లో పోలీసు ఆర్మీ లాంటి ఉద్యోగం సాధించాలి అంటే శారీరక శ్రమ అవసరమని తెలిపారు...కార్యక్రమంలో పాఠశాల వార్డు సభ్యులు ఏసురత్నం కోచ్ విక్రమ్ వ్యాయామ ఉపాధ్యాయులు స్వమిదాస్ రవికుమార్ పాల్గొన్నారు

# బిసిల గురించి కిషన్ రెడ్డికేం తెలుసు

హైదరాబాద్,: కిషన్ రెడ్డికి బీసీల గురించి ఏమి తెలుసని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కిషన్‌రెడ్డికి లేదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎక్కడ చేయలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణని రోల్ మోడల్‌గా తీసుకొమ్మన్నారని చెప్పారు. బీసీలం అల్ప సంతోషులమని అన్నారు. విమర్శలు ప్రతి విమర్శలు వల్ల సాధించేది ఏమీ లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఇకపోతే దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కులగణన చేసి రోల్ మోడల్‌గా నిలిచామని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్‌లో బీర్ల ఐలయ్య మాట్లాడారు. సాహోసోపేత నిర్ణయాలతో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. జనగణనలో కులగణన చేస్తామన్న మోదీ కేబినెట్‌కి ధన్యవాదాలు తెలిపారు. దేశం అంత బీసీలకి న్యాయం జరగాలని అన్నారు. ఇక్కడ ఉన్న బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ పాదయాత్రలో ప్రజల సమస్యలు చూసి కులగణన జరగాలని పోరాడారని చెప్పారు. తెలంగాణలో కులగణన రాహుల్ గాంధీ విజన్ అని చెప్పారు. కేంద్రమంత్రి అయ్యి ఉండి కిషన్‌రెడ్డి ఆలోచించి మాట్లాడాలని అన్నారు. ఏ లెక్కల ప్రకారం తమ కులగణన తప్పని కిషన్ రెడ్డి అంటున్నారని నిలదీశారు. రేపు కేంద్రం కులగణన చేసిన తర్వాత ఆ లెక్కలు చూసి చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణని కేంద్రం రోల్ మోడల్‌గా తీసుకున్నందుకు రాష్ట్ర బీజేపీ నేతలకి దిమ్మ తిరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి భారత్‌లో హీరోగా నిలబడటం కేంద్ర మంత్రులు జీర్ణించుకోలేక పోతున్నారని బీర్ల ఐలయ్య అన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న నిజాలు మాట్లాడారని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని గత పదేళ్లలో అభివృద్ధి చేయలేదని అన్న కవిత మాటలను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు కవితకి తలసరి ఆదాయం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కొండలు, గుట్టలు, వెంచర్లకు రైతు రైతుబంధు ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కులగణనలో పాల్గొనలేదని.. అప్పుడు కవితకి సామాజిక న్యాయం ఎందుకు గుర్తుకు రాలేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసినప్పుడు కవిత ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నపుడు కవితకి ఏం గుర్తుకురాదని విమర్శించారు. అధికారం పోయాక సామాజిక న్యాయమని కవిత అంటు–న్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పేదల నాయకుడని అభివర్ణించారు. ఇచ్చిన హామీలని ఒక్కొక్కటి అమలు చేస్తూ బీఆర్ఎస్ కంటే రేవంత్ ప్రభుత్వంలో మంచి పాలన అందిస్తున్నామని చెప్పారు. వరి ఏస్తే ఉరే అని చెప్పి కేసీఆర్ ఫాంహౌస్‌లో వరి పండించినప్పుడు కవితకి రైతులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు వచ్చేవని అన్నారు. గత పదేళ్లు ప్రశ్నించని కవిత తన పార్టీలో ప్రాధాన్యత తగ్గగానే ప్రశ్నించటం ప్రారంభించిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

**మాపై విమర్శలు చేస్తే సహించం**

**విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే దానం**

**తెలంగాణ ముమ్మాటికీ రోల్ మోడల్ అన్న బీర్ల అయిలయ్య**



## కేటీఆర్‌కు అరుదైన అవకాశం..

### ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సు నుంచి ఆహ్వానం

తెలంగాణ: మాజీ మంత్రి కేటీఆర్ జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌లో ముఖ్యవక్తగా పాల్గొననున్నారు. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే అంశంపై జరిగే ఈ సదస్సులో ఆయన ప్రసంగిస్తారు. కేటీఆర్ అనుభవాలు, ఆలోచనలు అంతర్జాతీయ విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ సేథీ తెలిపారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అరుదైన అవకాశం దక్కింది. ఆయన ప్రతిష్టాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ అంతర్జాతీయ సదస్సుకు హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరగనున్న ఈ సదస్సుకు కేటీఆర్‌ను ముఖ్యవక్తగా కేటీఆర్‌ను ఆహ్వానించారు. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ ఏడాది సదస్సు జరగనుంది. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ సేథీ మాట్లాడుతూ.. కేటీఆర్ తన అనుభవాలు, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, నిపుణులతో పంచుకుంటే, భారత అభివృద్ధి ప్రస్థానంలో భాగం కావడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటుందని తెలిపారు.

ప్రపంచ సమస్యల పరిష్కారం, స్థిరమైన అభివృద్ధికి సాంకేతికతల పాత్రపై ఈ సదస్సులో చర్చిస్తారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలు, సాంకేతిక ఆధారిత అభివృద్ధి నమూనాలను కేటీఆర్ వివరించనున్నట్లు వెల్లడించారు. కేటీఆర్ ఈ సదస్సులో పాల్గొనడం ద్వారా ప్రపంచంపై భారతదేశ సానుకూల ప్రభావం, నాయకత్వ లక్షణాలు బలంగా చాటవచ్చని సిద్ధార్థ్ సేథీ పేర్కొన్నారు. కాగా, యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతిపెద్ద కార్యక్రమాల్లో ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ ఒకటి. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలు, సాంకేతిక రంగాల్లో మార్పులు, ప్రపంచ సహకార అవకాశాలపై చర్చలు జరుగుతాయి. భారతదేశాన్ని ప్రపంచానికి చేరువ చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ లక్ష్యం.

ఇక గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఐటీ మంత్రిగా పని చేసిన కేటీఆర్.. తెలంగాణ రాష్ట్రాన్ని టెక్నాలజీ హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషించారు. హైదరాబాద్ మహా నగరంలో అనేక అంతర్జాతీయ ఐటీ కంపెనీలను స్థాపించడంలో ఆయన కృషి చేశారు. టీ-హబ్, వీ-హబ్, టీ-వర్క్స్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించారు. ఐటీ రంగం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపారు. ఐటీ రంగం ద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించడంలో కేటీఆర్ విశేషంగా కృషి చేశారు.

## గుప్తనిధుల కోసం క్షుద్రపూజలు.. బాలికను బలిచ్చేందుకు యత్నం..

సంగారెడ్డి: జిల్లా సదాశివపేటలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. బస్టాండ్ సమీపంలోని బీరువాల తయారీ కర్మాగారంలో మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో కొందరు వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహిస్తుండగా.. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అయోధ్యకు చెందిన ఓ స్వామీ ఈ పూజలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బంగారం కోసం ఆరేళ్ల బాలికను బలి ఇవ్వడానికి ప్రయత్నించారని స్థానికులు అనుమానిస్తున్నారు. బాలిక తండ్రి డబ్బు ఆశకు లొంగి పాపను పూజ స్థలానికి తీసుకొచ్చాడని సమాచారం.

సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో క్షుద్ర పూజలు తీవ్ర కలకలం రేపాయి. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల ఓ బీరువాల తయారీ కర్మాగారంలో మంగళవారం (ఏప్రిల్ 29) అర్ధరాత్రి దాటిన తర్వాత క్షుద్ర పూజలు జరుగుతున్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. బంగారం కోసం ఆరేళ్ల బాలికను బలి ఇవ్వడానికి ప్రయత్నించారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయోధ్య నుంచి వచ్చిన ఓ స్వామీ ఈ పూజలు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక సమాచారం.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బీరువాల కర్మాగారంలో నిధి ఉందని, బాలికను బలిస్తే బంగారం లభిస్తుందని స్వామీ నమ్మబలికాడు. దీంతో ఓ బాలిక తండ్రికి పెద్ద మొత్తంలో డబ్బు ఆశ చూపి పాపను పూజల కోసం తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. పూజలు చేస్తున్న సమయంలో బాలికను దుప్పటి కప్పి నిద్రపుచ్చారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి అప్రమత్తతతో పోలీసులు సకాలంలో చేరుకుని పూజలను అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే, పోలీసులు ఈ ఘటనను బయటకు పొక్కకుండా



ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బాలికను బలిచ్చే ప్రయత్నం జరిగిందంటే చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది, కానీ పోలీసులు గోప్యంగా ఉంచడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

పూజలు నిర్వహించిన వారిని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా, పూజల సమయంలో పెద్ద పళ్లెంలో మాంసం ఉండటం కలకలం రేపుతోంది. అది మనిషి మాంసమా లేదా జంతువులదా అని తేల్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బంగారం కోసం గతంలో ఇంకెవరినైనా బలి ఇచ్చి ఉండొచ్చనే కోణంలో కూడా పోలీసులు విచారణ జరపాలని వారు కోరుతున్నారు. ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీస్ స్టేషన్ల పేర్లు మార్పు.. కొత్తగా పీఎస్ ఏర్పాటు..

హైదరాబాద్: నగరంలో పోలీస్ స్టేషన్ల పేర్లను మారుస్తూ.. కొత్త స్టేషన్లను ఏర్పాటు చేస్తూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 35 ఏళ్ల తర్వాత జరిగిన ఈ పునర్వ్యవస్థీకరణలో భాగంగా టోలిచౌకిలో కొత్త లా అండ్ ఆర్డర్ పీఎస్‌గా ఏర్పాటు చేశారు. సెక్రటేరియట్, హుమాయున్‌నగర్, షాహినాయత్‌గంజ్ పీఎస్‌ల పేర్లను మార్చారు. 146 మంది సీఐలను బదిలీ చేయడంతో పాటు.. కొత్తగా 1200 మంది సిబ్బందిని, 11 లా అండ్ ఆర్డర్, 13 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను మంజూరు చేశారు.

హైదరాబాద్ నగర పోలీస్ వ్యవస్థలో సమూల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నగరంలోని కొన్ని ముఖ్యమైన ప్రాంతాల ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని.. కొన్ని పోలీస్ స్టేషన్లు, డివిజన్ల పేర్లను మారుస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. నూతనంగా 72వ లా అండ్ ఆర్డర్ పీఎస్‌గా టోలిచౌకి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిలిం నగర్, గోల్కొండ, హుమాయున్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని కొన్ని ప్రాంతాలను కలిపి టోలిచౌకి పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు.

అలాగే.. సెక్రటేరియట్ పోలీస్ స్టేషన్‌ను లేక్ పోలీస్ స్టేషన్‌గా, హుమాయున్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను మెహదీపట్నం పోలీస్ స్టేషన్‌గా, షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌ను గోషామహల్ పోలీస్ స్టేషన్‌గా పేర్లు మార్చినట్లు సీపీ ప్రకటించారు.



నారాయణగూడ, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి ట్రాఫిక్ పీఎస్‌లను రద్దు చేశారు. అలాగే నాంపల్లి ట్రాఫిక్ ఠాణా పేరును గాంధీనగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌గా మార్చారు. అంబర్‌పేట, లంగర్‌హౌస్, బహదూర్‌పుర, నల్లకుంట ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల పేర్లను సైతం.. ఉస్మానియా యూనివర్సిటీ, కుల్సుంపుర, ఛత్రినాక, సైదాబాద్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్లుగా మార్చారు.

ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల హద్దులు లా అండ్ ఆర్డర్ డివిజన్ల ప్రకారం ఉండాలని నిర్ణయించడంతో హైదరాబాద్ నగరంలో మూడు ట్రాఫిక్ పోలీసు స్టేషన్లను రద్దు చేశారు. నారాయణగూడ, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి ట్రాఫిక్ పీఎస్‌లను రద్దు చేశారు. అలాగే నాంపల్లి ట్రాఫిక్ ఠాణా పేరును గాంధీనగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌గా మార్చారు. అంబర్‌పేట, లంగర్‌హౌస్, బహదూర్‌పుర, నల్లకుంట ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల పేర్లను సైతం.. ఉస్మానియా యూనివర్సిటీ, కుల్సుంపుర, ఛత్రినాక, సైదాబాద్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్లుగా మార్చారు.

ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో దాదాపు 35 సంవత్సరాల తర్వాత పోలీస్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ జరిగిందన్నారు. ఇప్పటి దాకా నగరంలో 71 లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్లు, 31 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయని సీపీ తెలిపారు.

గత కొంతకాలంగా పోలీస్ స్టేషన్ల సరిహద్దుల విషయంలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని.. ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ల పరిధిపై గందరగోళం నెలకొందని సీపీ ఆనంద్ తెలిపారు. ఈ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి నివేదిక పంపించగా.. మార్పులకు ఆమోదం లభించిందన్నారు. నూతనంగా మార్చిన పోలీస్ స్టేషన్ల వివరాలను హైదరాబాద్ సిటీ పోలీస్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ స్థాయిలో పోలీస్ అధికారుల బదిలీలు జరిగాయి. ఏకంగా 146 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను (సీఐలు) బదిలీ చేస్తూ సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలు పోలీస్ శాఖలో పెద్ద ఎత్తున ప్రక్షాళనగా పరిగణించబడుతున్నాయి.

అంతేకాకుండా.. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు 1200 మంది సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది. మహిళా భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఏడు ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్లను కూడా మంజూరు చేశారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణను మరింత మెరుగుపరిచేందుకు రెండు కొత్త జోన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి జోన్‌కు ఒక ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు.

ఈ మార్పుల అనంతరం నగరంలో మొత్తం 72 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు మరియు 31 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయి. ఆయా పోలీస్ స్టేషన్లకు కొత్త ఇన్‌స్పెక్టర్లను కేటాయించడంతో పాటు.. ఉన్న ఇన్‌స్పెక్టర్లను కూడా బదిలీ చేశారు. ఈ చర్యలన్నీ నగరంలో పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఉద్దేశించినవిగా తెలుస్తోంది.

# మూసి మురుగుకు చెక్.. ఊహించని రేంజ్‌లో ప్రణాళిక..



హైదరాబాద్: మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ ప్రాజెక్టును చేపట్టింది. రూ. 3,100 కోట్లతో రెండు దశల్లో ట్రంక్ లైన్లు నిర్మించనున్నారు. 80 శాతం మురుగు మూసీలోకి చేరుతుండటంతో.. 39 అదనపు ఎస్టీపీలను నిర్మించనున్నారు. నిధుల సమీకరణకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తరం, దక్షిణం వైపు ట్రంక్ లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం మూసీ నదిలోకి నేరుగా మురుగు నీరు వదలడం వల్ల శుద్ధి కేంద్రాల లక్ష్యం నెరవేరడం లేదు. ట్రంక్ లైన్లు నిర్మించడం ద్వారా మురుగు నీటిని సేకరించి.. శుద్ధి కేంద్రాలకు తరలించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు.

హైదరాబాద్ నగరవాసులకు ఇబ్బందికరంగా మారిన మూసీ నది మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుం బిగించింది. మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని పూర్తిగా నిలిపివేయాలనే లక్ష్యంతో మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ (ఎంఆర్‌డీసీఎల్) విస్తృత ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. మూసీ నదికి ఇరువైపులా భారీ మురుగు ట్రంక్ లైన్లను నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రెండు దశల్లో రూ. 3,100 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

త్వరలో జలమండలి ఇంజనీర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి.. మురుగు కలుస్తున్న ప్రాంతాలను గుర్తించి.. లోటుపాట్లను విశ్లేషించిన తర్వాత కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని ఎంఆర్‌డీసీఎల్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రోజువారీగా ఉత్పత్తి అవుతున్న మురుగు నీటిలో 80 శాతం మూసీ నదిలోకి చేరుతోంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) మధ్యలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న నది పూర్తిగా మురుగుతో నిండిపోయింది.

గతంలో జంట జలాశయాల నుంచి నార్సింగి వరకు కొంతవరకు స్వచ్ఛమైన నీరు కనిపించేది. అయితే.. ఎగువ ప్రాంతాల్లో జనావాసాలు పెరగడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు నదికి ఇరువైపులా 45 కిలోమీటర్ల మేర 2,000 మిమీ నుంచి 2,600 మిమీ డయా పైపులైన్లతో మురుగును మళ్లించాలని గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూ. 3,100 కోట్ల వ్యయంతో డీపీఆర్ కూడా సిద్ధమైంది. ఆ ప్రణాళికను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తోంది.

ప్రస్తుతం నగరంలో 52 మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) ఉండగా.. సివరేజీ మాస్టర్ ప్లాన్ ప్రకారం మరో 39 ఎస్టీపీలు నిర్మించాల్సి ఉంది. ఈ ఎస్టీపీలను నిర్మించి, ట్రంక్ లైన్లకు అనుసంధానం చేయడం ద్వారా శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సమీకరణపై ఎంఆర్‌డీసీఎల్ దృష్టి సారించింది. పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను వివరిస్తూ నిధుల కోసం దరఖాస్తు చేశారు. త్వరలో సానుకూల నిర్ణయం వస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ప్రాజెక్టులో భాగంగా.. ఉత్తరం వైపు తారామతి బారాదరి, నానక్‌రామ్‌గూడ, ఇబ్రహీం చెరువు, కార్వాన్, నాంపల్లి, నారాయణగూడ, అంబర్‌పేట, రామంతాపూర్, పీర్జాదిగూడ, కొర్రేముల ప్రాంతాల మీదుగా 27.5 కిలోమీటర్ల మేర రూ. 1,054 కోట్లతో ట్రంక్ లైన్ నిర్మాణం చేపట్టనుండగా.. దక్షిణం వైపు బాపూఘాట్, అత్తాపూర్, చార్మినార్, మలక్‌పేట్, నాగోల్, గౌరెల్లి ప్రాంతాల్లో 15 కిలోమీటర్ల మేర రూ. 1,048.95 కోట్లతో నిర్మాణం చేపడతారు.

నదికి ఉత్తరం, దక్షిణం వైపున నగరంలో రూ. 996.96 కోట్లతో ట్రంక్ లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం మూసీ నదిలోకి నేరుగా మురుగు నీరు వదలడం వల్ల శుద్ధి కేంద్రాల లక్ష్యం నెరవేరడం లేదు. ట్రంక్ లైన్లు నిర్మించడం ద్వారా మురుగు నీటిని సేకరించి.. శుద్ధి కేంద్రాలకు తరలించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు.

## అంగన్‌వాడీ టీచర్లకు ట్యాబ్‌లు...

తెలంగాణ: తెలంగాణలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధునికీకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సొంత భవనాలు లేని 23,982 కేంద్రాలకు కొత్తవి నిర్మించనున్నారు. ఆరేళ్లలోపు పిల్లలకు నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. ఇక అంగన్‌వాడీ టీచర్లకు 5జీ ట్యాబ్‌లు ఇవ్వనున్నారు. ఈ మేరకు 2025-26 కార్యాచరణ ప్రణాళికను శిశు సంక్షేమ శాఖ ప్రకటించింది.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల సమూల మార్పునకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా, సొంత భవనాలు లేని 23,982 కేంద్రాలకు నూతన భవనాలు నిర్మించడంతో పాటు, ఆరేళ్లలోపు చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించనుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో, అంగన్‌వాడీ కేంద్రాలకు దూరంగా నివసిస్తున్న పిల్లల కోసం ప్రత్యేకంగా 23 మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది.

ప్రాథమిక విద్యలో చేరిన ప్రతి చిన్నారికి ఉచితంగా యూనిఫాం, బూట్లు అందించాలని నిర్ణయించింది. అలాగే, అంగన్‌వాడీ టీచర్ల పనితీరును మెరుగుపరచడానికి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడానికి వారికి 35,781 అత్యాధునిక ట్యాబ్‌లను అందించనుంది. ఒక్కో ట్యాబ్ కోసం రూ.20 వేలు ఖర్చు చేయనున్నారు. ఇటీవల మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను శిశు సంక్షేమ శాఖ ప్రకటించింది. తెలంగాణలో 35,700 అంగన్‌వాడీ కేంద్రాల్లో దాదాపు 23,982 కేంద్రాలకు సొంత భవనాలు లేవు. వీటిలో 12,363 కేంద్రాలు ప్రైవేటు అద్దె భవనాల్లో కొనసాగుతుండగా.. మిగిలినవి ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఉపాధి హామీ పథకం కింద 5,013 కేంద్రాలకు భవనాలు మంజూరు చేయగా, ఇప్పటివరకు కేవలం 225 భవనాల నిర్మాణం మాత్రమే పూర్తయింది. ఈ నేపథ్యంలో, మంత్రి సీతక్క ప్రతి మండలంలో కనీసం మూడు గ్రామాల్లో భవనాల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని ఈ ఏడాది చివరి నాటికి వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్డి, విద్యుత్ సౌకర్యం కల్పించడానికి రూ.లక్ష చొప్పున నిధులు కేటాయించనున్నారు. అంతేకాకుండా, ఆదివాసీ ప్రాంతాల్లో అంగన్‌వాడీ సేవలను విస్తరించే లక్ష్యంతో ఒక్కోటి రూ.12 లక్షల వ్యయంతో 85 నూతన కేంద్రాల నిర్మాణం పూర్తి చేయాలని శిశు సంక్షేమ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం అంగన్‌వాడీ టీచర్లు ఉపయోగిస్తున్న సాధారణ మొబైల్ ఫోన్లు, పిల్లల రోజువారీ హాజరు, సరుకుల రవాణా, వారి ఆరోగ్యం, బరువు, ఎత్తు వంటి సమాచారాన్ని నమోదు చేయడానికి అనువుగా లేవు. ఈ సమస్యను అధిగమించడానికి, 35,781 మంది అంగన్‌వాడీ టీచర్లకు 5%+% ట్యాబ్‌లను అందించాలని నిర్ణయించారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రంలోని అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# 3.5 కిలోల బంగారం.. దుబాయ్ నుంచే..



హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో దుబాయ్ నుండి వచ్చిన ప్రయాణికుడి వద్ద 3.5 కిలోల అక్రమ బంగారం పట్టుబడింది. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. బంగారాన్ని చట్టబద్ధంగా పొందడమే సురక్షితమని అధికారులు సూచిస్తున్నారు. ఇలాంటి వాటికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. గత కొద్ది నెలలుగా శంషాబాద్ విమానాశ్రయంలో ఇలాంటి అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. వివిధ రూపాల్లో.. చాకచక్యంగా బంగారాన్ని తరలించే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. నిఘా పెంచిన అధికారులు ఎప్పటికప్పుడు వారి ప్రయత్నాలను భగ్నం చేస్తున్నారు.

బంగారం ధరలు రోజురోజుకూ భగ్గుమంటున్నాయి. సామాన్యులకు అది కొనే ఆలోచన కూడా కష్టంగా మారుతోంది. ఈ పరిస్థితులను కొందరు అక్రమార్కులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ముఖ్యంగా అంతర్జాతీయ విమానాశ్రయాలు అక్రమ బంగారు రవాణాకు అడ్డాలుగా మారుతున్నాయి. శంషాబాద్ విమానాశ్రయంలో తాజాగా జరిగిన సంఘటనే ఇందుకు నిదర్శనం. దుబాయ్ నుండి వచ్చిన ఒక ప్రయాణికుడి వద్ద దాదాపు 3.5 కిలోల బంగారాన్ని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఈ బంగారం రూ.3.45 కోట్లు విలువ చేస్తుందని అధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించారు. నిందితుడు బంగారం రవాణాకు సంబంధించి ఎలాంటి సరైన ధ్రువపత్రాలు చూపించలేకపోయాడు.

బంగారం ధరలు ప్రస్తుతం లక్ష రూపాయల సమీపంలో ఉండటంతో.. తక్కువ ధరకు లభించే దుబాయ్ వంటి ప్రాంతాల నుండి బంగారాన్ని అక్రమంగా తరలించి ఇక్కడ అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకోవాలని స్మగ్లర్లు ప్రయత్నిస్తున్నారు. పట్టుబడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అతనితో పాటు ఈ అక్రమ రవాణాలో ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఇది ఒక్క సంఘటనే కాదు.. గత కొద్ది నెలలుగా శంషాబాద్ విమానాశ్రయంలో ఇలాంటి అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. వివిధ రూపాల్లో.. చాకచక్యంగా బంగారాన్ని తరలించే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొందరు దుస్తుల్లో దాచి తీసుకొస్తే.. మరికొందరు ఎలక్ట్రానిక్ వస్తువుల్లోనూ, ఆహార పదార్థాల్లోనూ బంగారాన్ని దాచి రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ.. నిఘా పెంచిన అధికారులు ఎప్పటికప్పుడు వారి ప్రయత్నాలను భగ్నం చేస్తున్నారు.

బంగారం కేవలం ఒక లోహం కాదు.. అది ఒక విలువైన సంపద. తరతరాలుగా దానికున్న ప్రాముఖ్యత, దానికున్న ఆర్థిక స్థిరత్వం ఎంతో మందిని ఆకర్షిస్తుంది. సంప్రదాయాలు, పెట్టుబడులు ఇలా ఎన్నో రూపాల్లో బంగారం మన జీవితాల్లో ఒక భాగమైపోయింది. అయితే.. దాని విలువ పెరిగే కొద్దీ, దానిని సొంతం చేసుకోవాలనే ఆశ కొందరిని తప్పుడు దారులకు నడిపిస్తోంది. శంషాబాద్‌లో పట్టుబడిన వ్యక్తి కూడా అలాంటి ఆశతోనే అక్రమ మార్గాన్ని ఎంచుకున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశ అతన్ని చట్టానికి చిక్కేలా చేసింది.

అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ.. అక్రమ రవాణాదారుల ఆట కట్టించడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ.. స్మగ్లర్లు కొత్త కొత్త మార్గాలను అన్వేషిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో.. ప్రయాణికులు కూడా మరింత బాధ్యతగా ఉండాలి. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలి. స్వార్థపూరితమైన కొందరి అత్యాశ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లడమే కాకుండా.. చట్టపరమైన ఇబ్బందులు కూడా తలెత్తుతాయి. కాబట్టి, బంగారాన్ని చట్టబద్ధమైన మార్గాల్లో పొందడమే సురక్షితమైన మార్గం. అక్రమ మార్గాల వెంట వెళ్తే.. చివరికి కష్టాలు తప్పవు.

# పదో తరగతిలో స్కూల్ టాపర్.. ఫలితాలు రాకముందే విషాదం

రాజన్న సిరిసిల్ల: జిల్లా బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ఆకుల నాగచైతన్య.. అదే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివింది. భవిష్యత్ మీద ఎన్నో ఆశలతో బుద్ధిగా చదువుకుంది. శ్రద్ధగా పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తుండగా.. అనుకోని ఘటన జరిగింది. తీవ్ర అనారోగ్యానికి గురై చనిపోయింది. ఏ లక్ష్యం పెట్టుకొని చదివిందో తెలియదు కానీ, తోటి విద్యార్థుల అందరి కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకొని స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఎన్ని మార్కులు వస్తే ఏం లాభం.. ఆనంద పడడానికి, లక్ష్యాన్ని సాధించడానికి ఆ విద్యార్థిని ఇప్పుడు లేదు. ఏప్రిల్ 30న విడుదలైన పదో తరగతి ఫలితాల్లో .. ఆకుల నాగ చైతన్యకు 510 మార్కులు వచ్చాయి. మల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అందరి కంటే ఎక్కువ మార్కులు ఆ అమ్మాయికే వచ్చాయి. నాగ చైతన్య టెన్త్‌లో స్కూల్ టాపర్‌గా నిలిచిన విషయాన్ని ఉపాధ్యాయులు ఆమె తల్లిదండ్రులకు చెప్పారు. దీంతో తమ బిడ్డ చదివిన పాఠశాలకు వచ్చిన ఆ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. కష్టపడి చదివి స్కూల్‌లో అందరికంటే ఫస్ట్ వచ్చిన తమ బిడ్డ.. రిజల్ట్ రాక



ముందే చనిపోవడంతో వారు రోదించిన తీరు అక్కడున్న వారందర్నీ కంటతడి పెట్టించింది. మరోవైపు టీచర్లు సైతం నాగ చైతన్య మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. నిజామాబాద్‌కు చెందిన సిర్ప క్రితి 600కి గానూ 596 మార్కులు సాధించారు. జిల్లాల వారీగా చూస్తే.. పదో తరగతి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా తొలి స్థానంలో నిలవగా.. వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచినట్లు అధికారులు తెలిపారు. లాస్ట్ ఇయర్‌తో పోలిస్తే ఉత్తీర్ణత శాతం 1.47% పెరిగింది. తెలంగాణలో జూన్ 3 నుంచి పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు.

## గుడి తలుపులు తెరిచిన పూజారి..
# అక్కడి సీన్ చూడగానే..

కృష్ణా: జిల్లా పామర్రులో ఓ ఆలయంలో చోరీ జరిగింది. పామర్రు మండలంలోని అడ్డాడలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఆలయ తాళాలు పగలగొట్టిన దొంగలు.. లోనికి ప్రవేశించి అందినకాడికి దోచుకెళ్లారు. హుండీ తాళాలు పగలగొట్టి చోరీ చేశారు. ఉదయాన్నే గుడికి వచ్చిన పూజారి.. తలుపులు తెరచి చూడగానే చోరీ జరిగిన విషయం తెలిసింది. దీంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆలయంలో చోరీ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

రోజురోజుకూ చోరీలు, దొంగతనాలు పెరిగిపోతున్నాయి. ఇన్ని రోజులు శివారు ప్రాంతాల్లోని ఇళ్లను టార్గెట్ చేస్తూ వచ్చిన దొంగలు.. ఇప్పుడు గుళ్లను టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఆలయాలలో చోరీల ఘటనలు ఈ మధ్య కాలంలో పెరిగిపోతున్నాయి. ఆలయాల వద్ద కొరవడిన నిఘా.. దొంగలకు మంచి అవకాశంగా మారుతోంది. సీసీ కెమెరాలను ఏమార్చి, ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్నారు. దేవుళ్ల నగలు, ఆభరణాలు, హుండీలు మాయం చేస్తున్నారు. ఇలాంటి ఘటనే కృష్ణా జిల్లాలో చోటుచేసుకుంది.

కృష్ణా జిల్లా పామర్రు మండలం అడ్డాడలోని ఓ ఆలయంలో చోరీ జరిగింది. స్థానికంగా ఉన్న రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో దొంగతనం జరిగింది. తాళాలు పగలగొట్టి ఆలయంలోకి ప్రవేశించిన దొంగలు.. ఆలయంలో అందినకాడికి దోచుకునిపోయారు. అయితే ఉదయాన్నే పూజారి గుడి తలుపులు తీసి చూడటంతో.. ఈ చోరీ వ్యవహారం తెలిసింది. హుండీ తాళాలు, గర్భగుడి తాళాలు పగల గొట్టి ఉండటం చూసిన ఆలయ పూజారి చూసి షాక్ అయ్యారు. వెంటనే పోలీసులకు దొంగతనం జరిగిన విషయాన్ని చేరవేశారు. అయితే ఆలయంలో ఏయే వస్తువులు చోరీ అయ్యాయనే సంగతిపై ఇంకా క్లారిటీ లేదు.

దర్శనానికి వచ్చి తిరిగి వెళ్తుండగా ప్రమాదం

మరోవైపు పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రమాదం జరిగింది. వాహనం బోల్తా పడటంతో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా మోపిదేవి మండలం వెంకటాపురానికి చెందిన భక్తులు బుధవారం తిరుపతమ్మ అమ్మవారి దర్శనం కోసం టాటా ఏస్ వాహనంలో వచ్చారు. దర్శనం అనంతరం స్థానికంగా ఉన్న గార్డెన్‌లో భోజనాలకు వెళ్తున్నారు.

ఈ సమయంలో వీరి వాహనం ప్రమాదానికి గురైంది. టాటా ఏస్ వాహనం మునేరు వంతెన దాటిన తర్వాత అదుపు తప్పింది. దీంతో టాటా ఏస్ వాహనంలో ఉన్న 12 మంది సిమెంట్ రోడ్డుపై పడిపోయారు. దీంతో 12 మందికి గాయాలయ్యాయి. అయితే ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన వారిని మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# రూ.2 లక్షల జీవిత బీమా..



ఉపాధి హామీ కూలీలకు ఏపీ ప్రభుత్వం ఊరట నిచ్చే నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఉపాధి హామీ కూలీలకు ప్రమాద బీమా కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. వీరికి ప్రధానమంత్రి జీవిత బీమా కల్పించింది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఉపాధి హామీ కూలీలను ఇకపై ఉపాధి హామీ శ్రామికులుగా పిలవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. పని ప్రదేశంలో వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షల జీవిత బీమా అందించనున్నట్లు తెలిపారు. అలాగే పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగితే వారికి అందించే పరిహారం మొత్తాన్ని కూడా రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచినట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో ఎస్‌బీఐతో ఏపీ పంచాయతీరాజ్ అధికారులు ఒప్పందం చేసుకున్నారు.

కార్మికుల దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పవన్ కళ్యాణ్.. ఉపాధి హామీ శ్రామికులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. వారి కష్టాలను, బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరమని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారిందని పవన్ అన్నారు. ఉపాధి హామీ పథకం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 75 లక్షల 23 వేల మంది సొంతూర్లలోనే ఉపాధి పొందుతున్నారని పవన్ కళ్యాణ్ వివరించారు. రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదని.. అందుకే ఇకపై ఉపాధి హామీ కూలీలని కాకుండా ఉపాధి హామీ శ్రామికులుగా పిలుద్దామని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఇకపై ప్రభుత్వం, అధికారులే కాకుండా మీడియా కూడా ఉపాధి కూలీలని కాకుండా ఉపాధి శ్రామికులుగా పిలవాలని విజ్ఞప్తి చేశారు.

మరోవైపు ఎండ తీవ్రత కారణంగా చాలా మంది ఉపాధి శ్రామికులు ఇబ్బందులు పడుతున్నారని పవన్ కళ్యాణ్ అన్నారు. ఉపాధి శ్రామికులు ఉదయం 11 గంటల్లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ పనులు పెండింగ్‌లో ఉంటే సాయంత్రం నాలుగు తర్వాత చేసేలా చూడాలని సూచించారు. ఉపాధి హామీ పనులు చేసే ప్రాంతాల్లో నీడ కోసం చిన్న పాకలు ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఉపాధి శ్రామికుల ప్రమాద బీమా కోసం స్టేట్ బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నట్లు వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశకత్వం, చంద్రబాబు నాయకత్వంలో ఉపాధి హామీ శ్రామికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు.

# అమరావతి ఆహ్వాన పత్రిక మారింది.. ఆయన పేరు..

కొత్తగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరును అమరావతి ఆహ్వాన పత్రికలో చేర్చారు. పైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరు, ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరుతో పాటుగా.. దిగువన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరును చేర్చారు. ఇక ఈ ఆహ్వాన పత్రికలను అందించి అతిథులను, రాజకీయ ముఖ్యులను అమరావతి పునఃప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేరు లేదంటూ పెద్ద ఎత్తున చర్చ



అమరావతి: పునఃప్రారంభోత్సవానికి ముహూర్తం దగ్గరపడుతోంది. శుక్రవారం ( మే 2) అమరావతి పునఃప్రారంభోత్సవం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. ఇందుకోసం అతిథులను ఏపీ ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. ఈ క్రమంలోనే అమరావతి ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆహ్వాన పత్రికలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పేర్లు మాత్రమే ఉండటంతో జనసైనికులు మండిపడ్డారు. తమ అధినేతకు గౌరవం ఇవ్వాలంటూ సోషల్ మీడియాను హోరెత్తించారు. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరును అమరావతి ఆహ్వాన పత్రికలో చేర్చుతూ మార్పులు చేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మే రెండో తేదీన ప్రధానమంత్రి మోదీ అమరావతికి రానున్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో అమరావతి పునఃప్రారంభోత్సవాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాకంగా తీసుకుంది. అందుకు అనుగుణంగా భారీగా ఏర్పాట్లు చేస్తోంది. భారీ బహిరంగ సభ కూడా నిర్వహిస్తున్నారు. ఇక అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులను వారి ఇళ్లకు వెళ్లి.. బొట్టు పెట్టి మరీ అమరావతి ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నారు. అయితే ప్రారంభోత్సవం నేపథ్యంలో అమరావతి పునఃప్రారంభోత్సవం ఆహ్వాన పత్రిక ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

అమరావతి పునఃప్రారంభంతో ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మారుతుందనేలా ఆహ్వాన పత్రికను రూపొందించారు. ఆహ్వాన పత్రిక మీద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్లు ఉంచారు. అలాగే అమరావతి స్థూపం, అమరావతి నగరానికి సంబంధించిన ఊహా చిత్రం ఉంది. అయితే ఈ ఆహ్వాన పత్రికలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేరు లేదంటూ పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ముఖ్యంగా జనసైనికులు సోషల్ మీడియా వేదికగా అమరావతి ఆహ్వాన పత్రికపై తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ పేరు లేకుండా అమరావతి ఆహ్వాన పత్రిక ఉండటం ఏమిటంటూ మండిపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ అధినేతకు తగిన గౌరవం ఇవ్వాలంటూ జనసైనికులు మండిపడ్డారు. అమరావతి రాజధాని కోసం, అమరావతి రైతుల కోసం నిలబడిన తమ అధినేతకు గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలో ఈ వివాదానికి ముగింపు పలికేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆ మేరకు అమరావతి ఆహ్వాన పత్రికలో మార్పులు చేర్చారు. కొత్తగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరును అమరావతి ఆహ్వాన పత్రికలో చేర్చారు. పైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరు, ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరుతో పాటుగా.. దిగువన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరును చేర్చారు. ఇక ఈ ఆహ్వాన పత్రికలను అందించి అతిథులను, రాజకీయ ముఖ్యులను అమరావతి పునఃప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రేపు సాయంత్రం ఈ కార్యక్రమం జరగనుంది. మధ్యాహ్నం మూడు గంటల 20 నిమిషాలకు ప్రధాని మోదీ అమరావతి చేరుకుంటారు. సుమారుగా గంటా 20 నిమిషాల పాటు ప్రధాని అమరావతిలో ఉంటారని తెలిసింది. ఈ సందర్భంగా పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం తిరిగి ఢిల్లీ బయల్దేరి వెళ్లనున్నారు.

## వేయి కిలోల స్టీల్‌తో అమరావతి అక్షర రూపం..
# ఫైబర్‌గ్లాస్‌తో మోదీ విగ్రహం..




అమరావతి: అమరావతి పునఃప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ప్రధాని నరేంద్ర మోదీ మే రెండో తేదీన పనులను పునఃప్రారంభిస్తారు. అమరావతి పునరుజ్జీవానికి గుర్తుగా భారీ అక్షర రూపం, విగ్రహాలు సిద్ధమయ్యాయి. తెనాలికి చెందిన శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర ఈ కళాఖండాలను రూపొందించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పేర్లతో పాటు బుద్ధుడు, మేక్ ఇన్ ఇండియా సింహం, ఎన్టీఆర్ విగ్రహాలు కొలువుదీరనున్నాయి. ప్రధానమంత్రి మోదీ సభ వద్ద వీటిని ఏర్పాటు చేయనున్నారు.

అమరావతి పునఃప్రారంభం కార్యక్రమానికి అంతా సిద్ధమైంది. మే రెండో తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అమరావతి పునరుజ్జీవాన్ని ప్రతిబింబించేలా భారీ అక్షర రూపం, విగ్రహాలు సిద్ధమయ్యాయి. అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభ వద్ద వీటిని ప్రదర్శించనున్నారు. అమరావతి అక్షర రూపాన్ని, ఇతర విగ్రహాలను తెనాలికి చెందిన కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర అనే శిల్పులు రూపొందించారు. ఓ వైపు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్లు, మరో వైపు గౌతమ బుద్ధుడు, మేక్ ఇన్ ఇండియా సింహం విగ్రహాలతో పాటుగా, ఎన్టీఆర్ విగ్రహాలను ఉంచారు.

ఈ కళాఖండం తయారీ కోసం ఇనుప స్క్రాప్, స్టెయిన్‌లెస్ స్టీల్, ఫైబర్‌గ్లాస్ ఉపయోగించారు. ఈ చిహ్నం ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వం , రాజకీయ ప్రయాణాన్ని తెలియజేస్తుందని శిల్పులు చెప్తున్నారు. కాటూరి వెంకటేశ్వరరావుతో పాటు ఆయన తనయుడు రవిచంద్ర ఈ విగ్రహం తయారీలో పాలుపంచుకున్నారు. గౌతమ బుద్ధుడి విగ్రహంతో పాటుగా, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహాల కోసం 1.5 టన్నుల ఇనుప స్క్రాప్ ఉపయోగించారు. అలాగే అమరావతి అక్షరాల కోసం 1,000 కిలోలు , 'మేక్ ఇన్ ఇండియా' సింహానికి 100 కిలోల స్టెయిన్‌లెస్ స్టీల్ ఉపయోగించినట్లు శిల్పులు తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విగ్రహం కోసం ఫైబర్ గ్లాస్ ఉపయోగించినట్లు వివరించారు. కాటూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 30 మంది శిల్పులు 20 రోజుల పాటు శ్రమించి దీనిని తయారు చేశారు.

మరోవైపు అమరావతిలో ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అమరావతి పునఃప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయినట్లు మంత్రులు తెలిపారు. అమరావతి ప్రారంభోత్సవం ఏర్పాట్లను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గురువారం పరిశీలించారు. అనంతరం మాట్లాడిన మంత్రులు.. శుక్రవారం మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ అమరావతికి చేరుకుంటారని తెలిపారు. మరోవైపు అమరావతి పునఃప్రారంభోత్సవం కోసం సభా ప్రాంగణం పూర్తి అయ్యింది. పార్కింగ్ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రధాని మోదీ సభకు ఐదు లక్షల నుంచి ఆరు లక్షల మంది వరకూ వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# ఐదేళ్లుగా ట్రాన్స్‌జెండర్‌తో ప్రేమ..



కర్నూలు: కర్నూలులో ఒక ట్రాన్స్‌జెండర్ యువతి తనను ప్రేమించి పెళ్లి చేసుకున్న వ్యక్తి మోసం చేశాడని ఆరోపిస్తూ అతని ఇంటి ముందు నిరసనకు దిగింది. ఐదేళ్ల ప్రేమ, పెళ్లి తర్వాత గణేష్ వేరే పెళ్లి చేసుకోవడంతో ట్రాన్స్ జెండర్ మోసపోయానని వాపోయింది. డబ్బులు తీసుకుని.. చంపేస్తామని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేసింది. న్యాయం కోసం ఆమె డిమాండ్ చేస్తోంది. ఈ ఘటన ట్రాన్స్‌జెండర్ల పట్ల సమాజంలో నెలకొన్న వివక్ష , మోసాలను మరోసారి తెరపైకి తెచ్చింది. చట్టపరంగా వివాహాలు చేసుకున్నప్పటికీ.. ఇలాంటి మోసాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

ప్రేమించి పెళ్లి చేసుకున్న వ్యక్తి మోసం చేయడంతో.. హైదరాబాద్‌కు చెందిన ట్రాన్స్‌జెండర్ యువతి తన స్నేహితులతో కలిసి తన భర్త ఇంటి ఎదుట నిరసనకు దిగింది. ఈ ఘటన కర్నూల్ జిల్లాలో చోటు చేసుకోగా.. ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. ఐదు సంవత్సరాల క్రితం కర్నూల్ జిల్లాకు చెందిన గణేష్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారడంతో ఇద్దరూ కొంత కాలం పాటు గాఢంగా ప్రేమించుకున్నారు. ఆ తర్వాత అతడు మంత్రాలయంలో తనను వివాహం చేసుకున్నాడని చెప్పింది.

అంతేకాకుండా.. తన తల్లిదండ్రులను ఒప్పించి ఇంటికి తీసుకువెళ్తానని నమ్మించాడని తెలిపింది. ప్రేమలో ఉన్న సమయంలో గణేష్ తన వద్ద నుండి లక్షా యాభై వేల రూపాయలు తీసుకున్నాడని.. అతనికి ల్యాప్‌టాప్, ఐఫోన్ కూడా కొనిచ్చానని ఆమె ఆరోపించింది. గణేష్ మాయమాటలు చెప్పి తనను ప్రేమ పేరుతో వలలో వేసుకున్నాడని ట్రాన్స్‌జెండర్ కన్నీటి పర్యంతమైంది. తాను ట్రాన్స్‌జెండర్ అని.. పిల్లలు పుట్టరని స్పష్టంగా చెప్పినప్పటికీ.. గణేష్ పెళ్లి చేసుకుంటానని నమ్మించి చివరికి మోసం చేశాడని ఆమె వాపోయింది. వారి వివాహం 2024 జూన్‌లో జరిగిందని చెప్పుకొచ్చింది.

గణేష్ తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పడానికి ప్రయత్నించగా.. వారు చంపేస్తామని బెదిరించారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. గణేష్‌తో తాను హైదరాబాద్‌లో కలిసి జీవించానని.. ఆ తర్వాత ఆమె వద్ద నుండి వెళ్ళిన తర్వాత గణేష్‌కు వేరే పెళ్లి చేసినట్లు తనకు తెలిసిందని ఆమె తెలిపింది. ఇప్పుడు గణేష్ తనను మోసం చేశాడని.. తాను అతనికి ఇచ్చిన డబ్బు తిరిగి కావాలని డిమాండ్ చేస్తోంది. న్యాయం కోసం ఆమె తన స్నేహితులతో కలిసి గణేష్ ఇంటి ముందు నిరసన తెలుపుతోంది. ఈ ఘటన ట్రాన్స్‌జెండర్ల పట్ల సమాజంలో నెలకొన్న వివక్ష , మోసాలను మరోసారి తెరపైకి తెచ్చింది. చట్టపరంగా వివాహాలు చేసుకున్నప్పటికీ.. ఇలాంటి మోసాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ట్రాన్స్‌జెండర్ల హక్కుల కోసం పోరాడుతున్న సంఘాలు ఈ ఘటనపై తీవ్రంగా స్పందించాయి. ఈ తరహా మోసాలు కేవలం వ్యక్తిగత విషాదాలే కాకుండా.. ట్రాన్స్‌జెండర్ల సామాజిక స్థితిపై కూడా ప్రభావం చూపుతాయి. ప్రేమ, బంధాల విషయంలో వారు మరింత అభద్రతా భావానికి గురయ్యే అవకాశం ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడటానికి సమాజంలో అవగాహన పెంచడం.. చట్టపరమైన రక్షణ కల్పించడం చాలా అవసరం. ప్రస్తుతం.. భారతదేశంలో ట్రాన్స్‌జెండర్ల వివాహాలకు సంబంధించి ప్రత్యేక చట్టాలు లేవు. ఇలా మోసా లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం కష్టమవుతోంది. ట్రాన్స్‌జెండర్ల హక్కులను పరిరక్షించడానికి వారికి న్యాయం జరిగేలా చూడటానికి సమగ్రమైన చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఉంది.

# పాకిస్థానీ మహిళలు.. నగరంలోనే ఉండొచ్చు..

కాకినాడ: జమ్మూకాశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ జాతీయులు దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశించింది.కాకినాడలో ఇద్దరు పాకిస్థాన్ మహిళలు ఎల్‌టీవీతో ఉంటున్నారు. భారత్, పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో కాకినాడ తీరంలో భద్రత కట్టుదిట్టం చేశారు.

జమ్మూకాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్ జాతీయులు భారత్ విడిచి వెళ్లాలని ఆదేశించింది.. గత నెల 29తో ఆ గడువు ముగిసింది. ఈ క్రమంలో నిఘా వర్గాలు దేశంలో ఎక్కడెక్కడ పాకిస్థాన్ పౌరులు ఉన్నారో ఆరా తీశారు.. అయితే ఏపీలో కూడా పాకిస్థానీయులు ఉన్నారని పోలీసులు గుర్తించారు. అన్నమయ్య జిల్లాలో ఐదుగురు.. విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో ఇద్దరు చొప్పున ఉన్నారు. కృష్ణా, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, కడప, రాజమహేంద్రవరంలో ఒక్కొక్కరు ఉన్నట్లు తేలింది. అయితే వీరి వీసాలను పరిశీలించిన అధికారులు కొందరికి లాంగ్ టర్మ్ వీసాలు ఉన్నవారు ఇక్కడే ఉండేందుకు అనుమతించారు. ఈ క్రమంలో కాకినాడ నగరంలో ఇద్దరు పాకిస్థాన్ మహిళలు ఉన్నట్లు గుర్తించారు. వీరికి భారత ప్రభుత్వం నుంచి దీర్ఘకాలిక వీసా (ఎల్‌టీవీ) ఉన్నట్లు తెలిసింది. వైద్య, లాంగ్‌టర్మ్, డిప్లొమాటిక్ వీసాలు ఉన్నవారికి మినహాయింపు ఉంది. దీంతో పోలీసులు వారి వివరాలను ఉన్నతాధికారులకు పంపించారు. ప్రస్తుతం వారు కాకినాడలోనే ఉంటున్నారని.. ఎల్‌టీవీ ఉండటంతో వారిని దేశం విడిచి వెళ్లాలని ఆదేశించలేదని పోలీసులు తెలిపారు. అలాగే భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులతో కాకినాడ తీరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. నేవీ, కోస్ట్‌గార్డ్, కస్టమ్స్ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. పాకిస్థాన్ నుంచి ఓడలు పోర్టులకు వచ్చినా, ఇతర నౌకల్లో పాకిస్తాన్ సిబ్బంది ఉన్నా షిప్పింగ్ డైరెక్టర్ జనరల్‌కు సమాచారం ఇవ్వాలని ఏపీ మారిటైం బోర్డు యంత్రాంగానికి, ప్రైవేటు పోర్టుల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, చైనా నుంచి వచ్చే నౌకలపైనా నిఘా ఉంచాలని ఆదేశించారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆధ్వర్యంలో పోలీసులు, బలగాలు తీర ప్రాంతంలో తనిఖీలు చేస్తున్నారు. కాకినాడ యాంకరేజి పోర్టు, డీప్ వాటర్ పోర్టు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, లాడ్జీలు ఇతర ప్రాంతాల్లో కూడా తనిఖీలు కొనసాగుతున్నాయి. కాకినాడ జిల్లా మాత్రమే కాదు.. మిగిలిన చోట్ల కూడా తీర ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# వైఎస్ జగన్‌కు ఏపీ ప్రభుత్వం ఆహ్వానం..



ఆంధ్రప్రదేశ్: రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఈ వేడుకకు వైఎస్ జగన్‌ను కూడా ఆహ్వానించారు. రాజకీయ వర్గాల్లో దీనిపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. శుక్రవారం జరిగే ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ప్రభుత్వం అందరికి ఆహ్వాన పత్రికలు పంపి ఆహ్వానిస్తోంది. ఈ క్రమంలో అమరావతి పునర్ని ర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కూడా కూటమి ప్రభుత్వం ఆహ్వానం పంపింది. మే 2న ప్రధాని చేతుల మీదుగా జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ.. ఆహ్వానపత్రికను అసిస్టెంట్ ప్రోటోకాల్ అధికారి తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసానికి వెళ్లి అందజేశారు. వాస్తవానికి ప్రభుత్వం తరఫున అసిస్టెంట్ ప్రోటోకాల్ అధికారి బుధవారం సాయంత్రం తాడేపల్లిలోని వైఎస్ జగన్ ఇంటి దగ్గరకు వెళ్లారు. కానీ ఆ సమయంలో జగన్ అందుబాటులో లేకపోవడంతో.. ఆయన పీఏ కే నాగేశ్వరరెడ్డికి ఆహ్వాన పత్రికను ప్రోటోకాల్ అధికారులు అందించారు. గతంలో కూడా అమరావతి ప్రారంభోత్సవానికి చంద్రబాబు ప్రభుత్వం ఆహ్వానం పంపించినా సరే అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్ మాత్రం రాలేదు. మరి జగన్ శుక్రవారం అమరావతిలో జరిగే కార్యక్రమానికి హాజరవుతారా, లేదా అన్నది అనే విషయం ఆసక్తికరంగా మారింది. ఇలాంటి సమయంలో వైఎస్ జగన్ అమరావతి కార్యక్రమానికి హాజరుకాకపోవచ్చనే టాక్ వినిపిస్తోంది. అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రంలో రూ. 1.07 లక్షల కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేయనున్నారు. అమరావతిలో రూ. 49,040 కోట్ల విలువైన పనులు, మిగిలిన డీఆర్‌డీవో, నేషనల్ హైవేలు, రైల్వే ఇతర త్రా కలిపి రూ. 57,962 కోట్ల పనులకు శ్రీకారం చుడతారు. విశాఖలోని మధురవాడలో పీఎం ఏక్తామాల్.. ఓ రైల్ ఓవర్ రైల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. రెండు రైల్వే లైన్లను జాతికి అంకితం చేయనున్నారు. ప్రధాని మోదీ రూ.6,856 కోట్ల విలువైన నేషనల్ హైవేలకు శంకుస్థాపనలతో పాటు పనులు పూర్తైనవాటిని జాతికి అంకితం చేస్తారు. రూ.3,176 కోట్ల మేర ఆరు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు.. ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రూ.3,680 కోట్ల మేర ఏడు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు.

# సింహాచలం ప్రమాద ఘటన..

సింహాచలం: సింహాచలం ఆలయంలో చందనోత్సవం రోజున గోడ కూలి ఏడుగురు చనిపోయిన సంగతి తెలిసిందే. చందనోత్సవం సందర్భంగా సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం చేసుకుందామని వచ్చిన భక్తులు.. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. అప్పన్న నిజరూప దర్శనం రోజున తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన మృతుల కుటుంబాల్లో తీవ్ర వేదనను మిగిల్చింది. రాష్ట్రం మొత్తాన్ని షాక్‌కు గురిచేసింది. సింహాచలం ప్రమాద ఘటనపై ప్రభుత్వం కూడా విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ ప్రమాదానికి కారణాలు ఏమిటనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిటీ ముందు కాంట్రాక్టర్ లక్ష్మణరావు షాకింగ్ విషయాలు వెల్లడించారు. అయితే లక్ష్మణరావు కాంట్రాక్టర్‌గా నిర్మించిన గోడ కూలి ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు భక్తులు చనిపోయారు. అయితే చందనోత్సవానికి సమయం చాలా తక్కువగా ఉందని.. తాను గోడ కట్టనని చెప్పానని కాంట్రాక్టర్ లక్ష్మణరావు చెప్తున్నారు. అయినా కూడా అధికారులు బలవంతంగా ఆ గోడను కట్టించారని విచారణ కమిటీ సభ్యులకు తెలియజేశారు. సింహాచలం దేవస్థానం, పర్యాటక శాఖ అధికారులు బలవంతంగా గోడ కట్టించారని కాంట్రాక్టర్ లక్ష్మణరావు తెలిపారు. 6 రోజుల వ్యవధిలో గోడ కట్టడం సాధ్యం కాదని ముందే చెప్పానని.. అధికారుల బలవంతంతో చందనోత్సవానికి కేవలం నాలుగు రోజుల ముందే గోడ పనులు మొదలు పెట్టినట్లు వివరించారు. తాత్కాలిక గోడ అని చెప్పడంతోనే గోడ పనులు చేపట్టినట్లు కాంట్రాక్టర్ కమిటీ అధికారుల ముందు తన వాదన వినిపించారు. మరోవైపు గోడ కట్టే సమయంలో ఇంజినీర్ లేరని కాంట్రాక్టర్ చెప్పగా, ఇంజినీర్ అక్కడే ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీంతో విచారణ కమిటీ అధికారులు అయోమయంలో పడినట్లు తెలిసింది.



సింహాచలం చందనోత్సవం సందర్భంగా రూ.300 టికెట్ కౌంటర్ క్యూలైన్ వద్ద ఉన్న గోడ కూలిపోవటంతో ఈ ప్రమాదం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున 2-3 గంటల ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో విశాఖపట్నం మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు చనిపోయారు. మృతుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కూడా ఉన్నారు. అయితే ఈ గోడను నాసిరకంగా నిర్మించడం వలనే ప్రమాదం జరిగిందని ఆరోపణలు వచ్చాయి.. ఈ నేపథ్యంలో సింహాచలం ప్రమాద ఘటనపై విచారణకు ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. మూడు రోజుల్లోగా ప్రాథమిక నివేదిక సమర్పించాలని ఆదేశించింది.

## ‘2025 సీజన్ తర్వాత ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలి’



ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ఈ సారి పేలవ ప్రదర్శన చేస్తోంది. సీఎస్కే అన్ని విభాగాల్లో విఫలమవుతూ ప్లే ఆఫ్స్ రేసులో చాలా వెనుకబడి పోయింది. ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడి రెండే విజయాలు సాధించింది. కెప్టెన్సీ పగ్గాలు అందుకున్న ధోనీ కూడా పెద్దగా రాణించట్లేదు. ఈ సీజన్‌లో 98 బంతులు ఎదుర్కొన్న ధోనీ.. 140 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్ ధోనీ గురించి మాట్లాడాడు. 2025 సీజన్ తర్వాత ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలని సూచించాడు.

‘ధోనీ ఇప్పటికే తాను సాధించాల్సిందంతా సాధించేశాడు. ఆటపరంగా అతను ఇంకా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. అయితే, ఏం చేయాలన్నది మాత్రం అతని ఇష్టమే. కానీ, నా అభిప్రాయం ప్రకారం జట్టు అవసరాల దృష్ట్యా వచ్చే ఏడాది అతను ఆడాల్సిన అవసరం లేదు. ఐ లవ్ యూ ఎం ఎస్. నువ్వొక ఛాంపియన్‌వి. ఐకాన్‌వి’ అని గిల్‌క్రిస్ట్ పేర్కొన్నాడు. వచ్చే సీజన్‌కు ముందు జట్టులో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నాడు. ధోనీతోపాటు షేక్ రషీద్, డేవాన్ కాన్వే, దీపక్ హుడాలను పక్కనపెట్టాలని గిల్‌క్రిస్ట్ సూచించాడు. ఇక, ఐపీఎల్ 2025 సీజన్‌లో దిశ ముగిసేసరికి పాయింట్ల పట్టికలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ టాప్ 2లో నిలుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశాడు.

## హెచ్‌సీఏకు ఊరట.. ఆర్థిక నిర్ణయాలు వద్దన్న ఉత్తర్వులపై స్టే




హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిధుల వినియోగానికి సంబంధించి పాలకవర్గంపై ఆరోపణల నేపథ్యంలో ఆర్థిక పరమైన విధాన నిర్ణయాలు తీసుకోరాదని గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ డివిజన్ బెంచ్ స్టే ఆదేశాలు జారీ చేసింది. హెచ్‌సీఏ నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు జరిపించాలని సీబీఐ, ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు లేవంటూ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్(టీసీఏ) దాఖలు చేసిన కేసులో సింగిల్ జడ్జి ఆర్థికపరమైన విధాన నిర్ణయాలు తీసుకోరాదని హెచ్‌సీఏను ఆదేశించారు.

ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ హెచ్‌సీఏ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను తాతాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారా ధర్మాసనం బుధవారం విచారించింది. పిటిషన్‌లో లేని అంశాల జోలికి వెళ్లి సింగిల్ జడ్జి ఆదేశాలు ఇచ్చారని పేర్కొంది. అప్పీల్‌లోని ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది. విచారణను జూన్ నెలకు వాయిదా వేసింది.

# శ్రేయస్ సూపర్ ఇన్నింగ్స్

# పంజాబ్ పైకి




చెన్నై : ఐపీఎల్–18 ప్లేఆఫ్స్ రేసు హోరాహోరీగా సాగుతున్న వేళ.. పంజాబ్ కింగ్స్ కీలక విజయం సాధించింది. బుధవారం ఆ జట్టు 4 వికెట్ల తేడాతో చెన్నైని దాని సొంతగడ్డపై ఓడించింది. మొదట సామ్ కరన్ (88బీ 47 బంతుల్లో 9ఐ4, 4ఐ6) మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో సీఎస్కే 190 పరుగులు చేసి ఆలౌటైంది. పంజాబ్ బౌలర్లలో హ్యాట్రిక్ వీరుడు చాహల్ (4/32)తో పాటు అర్ష్‌దీప్ (2/25), మార్కో యాన్సెన్ (2/30) ఆకట్టుకున్నారు. అనంతరం శ్రేయస్ అయ్యర్ (72బీ 41 బంతుల్లో 5ఐ4, 4ఐ6), ప్రభ్‌సిమ్రన్ (54) అదరగొట్టడంతో లక్ష్యాన్ని పంజాబ్ 19.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. చెన్నై బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/28), పతిరన (2/45) రాణించారు. ఇప్పటిదాకా సాంకేతికంగా మాత్రమే ప్లేఆఫ్స్ రేసులో ఉన్న చెన్నై.. 10 మ్యాచ్‌ల్లో ఎనిమిదో ఓటమితో పోటీ నుంచి నిష్క్రమించింది. మిగతా నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచినా ప్రయోజనం ఉండదు.

**ప్రభ్‌సిమ్రన్ మొదలుపెడితే..:** సాధారణంగా చెపాక్‌లో 191 పరుగుల ఛేదన చాలా కష్టమే అయినప్పటికీ.. ప్రభ్‌సిమ్రన్ ఇచ్చిన మెరుపు ఆరంభం వల్ల పంజాబ్ పని తేలికైపోయింది. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అతను.. మరో ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (23బీ 15 బంతుల్లో 5ఐ4)తో కలిసి ఛేదనను ధాటిగా ఆరంభించాడు. ఇద్దరూ పోటీపడి బౌండరీలు బాదడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. అయిదో ఓవర్లో ప్రియాంశ్ ఔటయ్యేసరికే పంజాబ్ 46 పరుగులు చేసింది. తర్వాత ప్రభ్‌సిమ్రన్ ఇంకా దూకుడు పెంచాడు. మరో ఎండ్‌లో శ్రేయస్ నిలకడగా ఆడడంతో పంజాబ్‌కు ఎదురు లేకపోయింది. ఆ జట్టు మరో వికెట్ కోల్పోకుండా 11వ ఓవర్లోనే వంద దాటేసింది. అర్ధశతకం తర్వాత ప్రభ్‌సిమ్రన్ ఔటైనా.. శ్రేయస్ దూకుడు కొనసాగించడంతో చెన్నైకి ఇబ్బందులు తప్పలేదు. నేహాల్ వధేరా (5) ఎక్కువసేపు నిలవకపోయినా.. అయిదో స్థానంలో వచ్చిన శశాంక్ (23) ఉన్నంతసేపు మెరుపులు షాట్లు ఆడడంతో పంజాబ్ లక్ష్యానికి చేరువైంది. బౌండరీ వద్ద బ్రెవిస్ పట్టిన సంచలన క్యాచ్‌కు శశాంక్ వెనుదిరిగినా.. అప్పటికే మ్యాచ్ పంజాబ్ చేతుల్లోకి వచ్చేసింది. ఆఖర్లో శ్రేయస్, సూర్యాంశ్ (1) ఔటైనప్పటికీ.. యాన్సెన్ బౌండరీతో పంజాబ్ విజయం పూర్తయింది.

**కరన్ ధనాధన్:** ఈ సీజన్లో ప్రధానంగా బ్యాటింగ్ వైఫల్యం వల్లే వెనుకబడ్డ చెన్నై.. ఈ మ్యాచ్‌లో ధాటిగా ఆడి పెద్ద స్కోరు చేసింది. అయితే ఆ జట్టు ఇన్నింగ్స్ ఎప్పట్లాగే నత్తనడకన ఆరంభమైంది. గుంటూరు కుర్రాడు షేక్ రషీద్ (11) రెండు షాట్లు ఆడి ఔటైపోగా.. గత రెండు మ్యాచ్‌ల్లో ఆకట్టుకున్న ఆయుష్ మాత్రే (7) ఈసారి విఫలమయ్యాడు. ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్‌ను ఆరంభించిన జడేజా (17) సైతం ఎక్కువసేపు నిలవకపోవడంతో పవర్ ప్లే ముగిసేసరికి చెన్నై 48/3తో నిలిచింది. ఈ స్థితిలో సామ్ కరన్ సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. అతడికి బ్రెవిస్ (32) రూపంలో సరైన భాగస్వామి లభించడంతో ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. ఇద్దరూ భారీ షాట్లు ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. 30 బంతుల్లోనే కరన్ అర్ధశతకం పూర్తయింది. బ్రెవిస్ ఔటయ్యాక కూడా కరన్ దూకుడు కొనసాగింది. సూర్యాంశ్ హెగ్డే వేసిన 16వ ఓవర్లో 2 సిక్సర్లు, 2 ఫోర్లు బాది 80ల్లోకి వచ్చేశాడు. ఈ దశలో అతడి సెంచరీ, చెన్నై 200 దాటడం లాంఛనమే అనిపించింది. కానీ తర్వాతి ఓవర్లో కరన్‌ను యాన్సెన్ ఔట్ చేశాడు. 19వ ఓవర్లో చాహల్.. ధోని (11) సహా నాలుగు వికెట్లు తీసి సీఎస్కేను గట్టి దెబ్బ తీశాడు.




అతను చివరి మూడు బంతులకు దీపక్ హుడా, కాంబోజ్, నూర్ అహ్మద్‌లను ఔట్ చేసి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. 19.2 ఓవర్లకే చెన్నై ఆలౌటైంది.

## అతడిపై అంత దృష్టి వద్దు: ద్రవిడ్



దిల్లీ: మెరుపు సెంచరీతో సంచలనం సృష్టించిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపైనే ఇప్పుడు చర్చంతా. రాజస్థాన్ కోచ్ రాహుల్ మాత్రం జనం దృష్టి నిరంతరం అతడిపై ఉండకూడదని కోరుకుంటున్నాడు. కానీ అది తన నియంత్రణలో లేనిదని అన్నాడు. “ప్రజల దృష్టి నుంచి పూర్తిగా అతణ్ని తప్పించడం సాధ్యం కాదు. జనం అతడి గురించి చేసే చర్చలను నేను నియంత్రించలేను. నేను విలేకరుల ముందుకొస్తే ప్రశ్నలన్నీ వైభవ్ గురించే అడుగుతున్నారు” అని అన్నాడు. అందరూ వైభవ్‌నే ఆసక్తిగా చూస్తున్న నేపథ్యంలో అతణ్ని కాపాడడమెలా అన్న ప్రశ్నకు ద్రవిడ్ స్పందించాడు. “ఈ పరిస్థితి వైభవ్‌కు సవాలుతో కూడుకున్నదే. అదే సమయంలో ఉత్తేజం కూడా కలుగుతుంది. అతడిపై మనం ఎక్కువ దృష్టి సారించకూడదన్నది నా ఉద్దేశం. కానీ అలా జరగదని చెప్పలేం. అది జరుగుతుందని గుర్తించి.. అతడికి మద్దతివ్వాలి” అని అన్నాడు. వైభవ్‌ను ప్రత్యేకంగా నిలుపుతున్నదేంటి అన్న ప్రశ్నకు బదులిస్తూ.. “అతడి నిర్భీతి, ఏ పరిస్థితుల్లోనూ సంయమనం కోల్పోకపోవడం నన్ను ఆకట్టుకున్నాయి. సాధారణంగా ఇంత చిన్న వయసు వారిలో ఆ లక్షణాలు కనపడవు. అతడు చాలా రకాల షాట్లు ఆడగలడు. ముందు ముందు ఇంకా మెరుగుపడతాడు” అని ద్రవిడ్ చెప్పాడు.

## అప్పుడే రిటైరవ్వాలని అనుకున్నా : అశ్విన్



దిల్లీ: తన వందో టెస్టు తర్వాత రిటైర్మెంట్ గురించి ఆలోచించినా.. ఆస్ట్రేలియా పర్యటన మధ్యలో నిర్ణయం తీసుకున్నట్లు భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తెలిపాడు. “నిజాయతీగా చెప్పాలంటే 100వ టెస్టు (2024 మార్చి– ధర్మశాల) తర్వాత రిటైరవ్వాలని అనుకున్నా. కానీ బాగా ఆడుతున్నా.. వికెట్లు తీస్తున్నా. పరుగులు సాధిస్తున్నా కదా సొంతగడ్డపై ఒక అవకాశం తీసుకుందామని భావించా. చెన్నైలో బంగ్లాదేశ్‌తో టెస్టులో ముగించేవాడినే. అయితే ఆ మ్యాచ్‌లో ఆరు వికెట్లు తీసి, సెంచరీ సాధించా. బాగా ఆడుతున్నప్పుడు వీడ్కోలు పలకడం చాలా కష్టం. కాబట్టి అలాగే కొనసాగా. న్యూజిలాండ్ చేతిలో సిరీస్ కోల్పోయాం. ఒకదాని తర్వాత ఒకటి ఆడుతూనే ఉన్నా. ఆస్ట్రేలియా వెళ్దామని అనుకున్నా. అక్కడేం జరుగుతుందో చూద్దామని భావించా. గత ఆసీస్ పర్యటనలో అద్భుతంగా రాణించడమే ఇందుకు కారణం. ఆడితే బాగుంటుందని అనిపించింది. సరదగా గడుపుతున్నా. కానీ ఎక్కువగా మైదానంలో ఉంటుండటంతో మానసికంగా, శారీరకంగా నన్ను నిరుత్సాహపరిచిన అంశం కుటుంబానికి సమయం ఇవ్వకపోతుండటమే. పెర్త్ టెస్టులో అవకాశం రాకపోయేసరికి ఇక సమయం వచ్చిందనే నిర్ణయానికి వచ్చా” అని అశ్విన్ పేర్కొన్నాడు.

## 4100లో జాతీయ రికార్డు




చండీగఢ్: ఇండియా ఓపెన్ రిలే పోటీల్లో గుర్విందర్ సింగ్, అనిమేశ్, మణికంఠ, అమ్లాన్‌ల కూడిన పురుషుల జట్టు 4×100 రిలేలో జాతీయ రికార్డును సృష్టించింది. 38.69 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తి చేసిన ఈ చతుష్టయం.. 15 ఏళ్ల జాతీయ రికార్డును బద్దలు కొట్టింది. 2010 కామన్వెల్త్ క్రీడల సందర్భంగా రెహమతుల్లా, సురేశ్, షమీర్, ఖురేషీలతో కూడిన జట్టు రికార్డు (38.89) నెలకొల్పింది. మహిళల 4×100 మీటర్ల విభాగంలో తెలుగమ్మాయి, ‘లక్ష్య’ అథ్లెట్ నిత్య గంధె, శర్వాణి, అభినయ, స్నేహలతో కూడిన బృందం విజేతగా నిలిచింది. 44.12 సెకన్లలో రేసు పూర్తి చేసింది. ఈ జట్టు ఎన్‌సీఓఈ త్రివేంద్రంకు ప్రాతినిధ్యం వహించింది. ఇటీవల ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్‌లో నిత్య రెండు స్వర్ణాలు నెగ్గిన సంగతి తెలిసిందే.

## అవును.. విడాకులు తీసుకున్నా: మేరీకోమ్



దిల్లీ: తన భర్త కరుంగ్ ఆంఖోలర్ నుంచి విడిపోయిన విషయాన్ని దిగ్గజ బాక్సర్ మేరీకోమ్ ధ్రువీకరించింది. తామిద్దరం పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నట్లు ఆమె ప్రకటించింది. 2023 డిసెంబరు నుంచే మేరీ, కరుంగ్ విడిగా ఉంటున్నట్లు సమాచారం. అయితే తన వ్యక్తిగత జీవితం గురించి మీడియాలో రకరకాల వార్తలు వస్తున్న నేపథ్యంలో మేరీ ఒక ప్రకటనలో స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేసింది. తన వ్యాపార భాగస్వామి, మేరీకోమ్ ఫౌండేషన్ ఛైర్మన్ హితేశ్ చౌదరితో తాను ప్రేమలో ఉన్నట్లు వస్తున్న వార్తలను ఆమె కొట్టిపారేసింది. నిరాధారమైన ఇలాంటి వార్తలను కొనసాగిస్తే న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని మేరీ హెచ్చరించింది.

## వచ్చే ఆసియా క్రీడల్లోనూ క్రికెట్‌కు చోటు

ఢిల్లీ: వచ్చే ఏడాది జపాన్ వేదికగా జరగాల్సి ఉన్న ఆసియా క్రీడల్లోనూ క్రికెట్ తన స్థానాన్ని నిలుపుకుంది. తొమ్మిదేండ్ల విరామం తర్వాత 2023 హాంగ్జౌ (చైనా)లో జరిగిన ఆసియా క్రీడల్లో తిరిగి చోటు దక్కించుకున్న క్రికెట్.. తన స్థానాన్ని నిలుపుకున్నదని తాజాగా ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ఓసీఏ) బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.

2026 సెప్టెంబర్–అక్టోబర్ మధ్య జపాన్‌లోని ఐచి–నగోయలో ఆసియా క్రీడలు జరుగనున్నాయి. ఈ మేరకు ఓసీఏతో పాటు ఆసియా క్రీడల నిర్వహణ కమిటీ నగోయలో నిర్వహించిన సమావేశంలో.. క్రికెట్‌తో పాటు మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్‌కూ ఆమోదం లభించినట్టు వెల్లడించింది. హాంగ్జౌలో భారత పురుషుల, మహిళల జట్లు స్వర్ణ పతకాలు సాధించిన విషయం తెలిసిందే.

# ఫోన్ నంబర్ షేర్ చేసిన పాయల్..



పాయల్ రాజ్‌పుత్ ప్రస్తుతం నెట్టింట్లో వేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. పాయల్ రాజ్‌పుత్ ఇంట్లో ఓ పెట్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ పెట్‌కి ఇంకో ఐదు పిల్లలు తోడైనట్టుగా కనిపిస్తోంది. వీటన్నింటి కోసం పాయల్ సపరేట్‌గా ఓ షెల్టర్‌ను చూస్తోందట. పెట్స్ కోసం చూస్తున్న ఈ షెల్టర్‌తో తనకు సపోర్ట్ చేయాలని పాయల్ కోరింది. ఈమేరకు ఫోన్ నంబర్‌ను షేర్ చేసింది.

పాయల్ రాజ్‌పుత్ తాజాగా ఓ పోస్ట్ వేసింది. అందులో తన పెట్స్ గురించి ఓ షెల్టర్ కోసం ప్రయత్నిస్తున్నట్టుగా కనిపిస్తోంది. దీని కోసం తన టీంలోని ఓ మెంబర్ ఫోన్ నంబర్‌ను పోస్ట్ చేసింది. పాయల్ అసలే పెట్ లవర్ అన్న సంగతి తెలిసిందే. ఇక పాయల్ ఇప్పుడు తన పెట్స్ కోసం ఆరాట పడుతోంది. రీసెంట్‌గా పాయల్ ఇంట్లో ఉన్న పెట్‌కి పిల్లలు పుట్టినట్టుగా ఉన్నారు. ఇప్పుడు ఇంటి నిండా పెట్స్ అయినట్టుగా కనిపిస్తోంది. అందుకే పెట్స్ కోసం సపరేట్‌గా షెల్టర్‌ను ఏర్పాటు చేసే ప్రయత్నంలో పాయల్ ఉన్నట్టుగా తెలుస్తోంది.

పాయల్ తాజాగా తన టీం మెంబర్‌లోని ఎవరో ఒకరి ఫోన్ నంబర్‌ను ఇలా షేర్ చేసినట్టుగా కనిపిస్తోంది. ఆ ఫోన్ నంబర్ షేర్ చేస్తూ.. పెట్స్ షెల్టర్‌కు సంబంధించిన సమాచారాన్ని తెలియజేయమని కోరింది. ప్రస్తుతం అయితే పాయల్ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. అటు సినిమా ఆఫర్లు ఎక్కువగా రావడం లేదు.. ఇటు తండ్రికి సర్జరీ జరుగుతోంది.

టాలీవుడ్‌లో పాయల్‌కి ఇప్పుడు ఎక్కువగా అవకాశాలు రావడం లేదు. మంగళవారం ఓ మోస్తరుగా హిట్ అయినా కూడా పాయల్‌కి మాత్రం కలిసి రాలేదు. పాయల్ నటన బాగానే ఉందని ప్రశంసలు వచ్చినా.. ఆఫర్లు మాత్రం అంతగా రాలేదు. ఇక మంగళవారం సీక్వెల్ అనౌన్స్ చేసినా కూడా అందులో పాయల్ కనిపించే ఛాన్స్ లేదని క్లారిటీ వచ్చింది. అజయ్ భూపతి వేరే హీరోయిన్‌ను తీసుకుంటున్నాడని సమాచారం. ఇక పాయల్ రాజ్‌పుత్ కెరీర్‌లో ఆర్‌ఎక్స్ 100 తప్పా మరేతర చిత్రాలు వర్కౌట్ కాకపోవడం, అది మినహా ఒక్క హిట్ లేకపోవడంతో కెరీర్ డౌన్ ఫాల్ అయింది. ఎప్పుడూ అందాల ప్రదర్శన, ఏదో ఒక సినిమా చేసేయడం, కథలు, పాత్రల్ని పట్టించుకోకుండా సినిమాల్ని చేయడంతో ఇలా కెరీర్ ముగిసే దశకు వచ్చినట్టు అనిపిస్తుంది. ఇప్పుడు పాయల్ చేతిలో ఏ క్రేజీ ప్రాజెక్ట్ లేదు. మంగళవారం వచ్చి ఉండకపోతే పాయల్ కెరీర్ ఆల్రెడీ క్లోజ్ అయ్యేదేమో అనేట్టుగా ఉంది. మంగళవారం సినిమాతో అంతో ఇంతో ట్రెండ్‌లోకి వచ్చి పాయల్. మళ్లీ పాయల్‌కు ఎప్పుడు బ్రేక్ వస్తుందో చూడాలి.





# చిరంజీవి చెప్పిన మాటతో పూర్తిగా మారిపోయా

గోపీచంద్ మలినేని ప్రస్తుతం బాలీవుడ్‌లో వంద కోట్ల డైరెక్టర్ అయిపోయాడు. సన్నీ డియోల్‌తో కలిసి చేసిన జాట్ చిత్రం అక్కడ ఓ మోస్తరుగా హిట్ అయింది. వంద కోట్లు రాబట్టి మంచి విజయాన్ని అయితే దక్కించుకుంది. ఇక ఇప్పుడు మళ్లీ బాలయ్యతో ఓ సినిమాను చేయాలని గోపీచంద్ ట్రై చేస్తున్నట్టుగా ఉన్నాడు. ఈ క్రమంలో గోపీచంద్ మలినేని ఇచ్చిన ఇంటర్వ్యూ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గోపీచంద్ మలినేని తాజాగా జాట్ సక్సెస్ సెలెబ్రేషన్స్‌లో సందడి చేస్తున్నాడు. బాలీవుడ్‌లో జాట్ అంటూ గోపీచంద్ మంచి డెబ్యూ ఇచ్చాడు. అసలే ఇప్పుడు మన సౌత్ మేకర్లకు అక్కడ గిరాకీ పెరిగింది. మాస్ మసాలా యాక్షన్ ఎంటర్టైనర్‌లను అక్కడి జనాలు ఎక్కువగా ఇష్టపడుతన్నారు. ఇక్కడ రొటీన్ ఫార్ములానే అయినా.. అక్కడే అలాంటి మాస్ యాక్షన్ చిత్రాలే ఎక్కువగా నడుస్తున్నాయి. ఇక జాట్ సినిమా సన్నీ డియోల్‌కు మంచి హిట్టుగా నిలిచింది. వింటేజ్ సన్నీ డియోల్‌ను చూపించాడంటూ గోపీచంద్ మీద అక్కడి హీరో ఫ్యాన్స్ ప్రశంసలు కురిపించారు.

ఇక గోపీచంద్ మలినేని మళ్లీ తన నెక్ట్స్ మూవీ మీద ఫోకస్ పెట్టినట్టుగా తెలుస్తోంది. బాలయ్యతో మళ్లీ ఓ పవర్ ఫుల్ సినిమాని తీసేందుకు గోపీచంద్ రెడీ అవుతున్నట్టుగా సమాచారం. ఇక ఈ డైరెక్టర్ తన కెరీర్ ప్రారంభంలో ఎన్నో చిత్రాలకు అసిస్టెంట్‌గా, అసోసియేటివ్‌గా పని చేసిన సంగతి తెలిసిందే. అయితే అందరివాడు టైంలో చిరంజీవి చెప్పిన సలహాలు, స్టాలిన్ టైంలో తాను నేర్చుకున్న పాఠాలే ఈ స్థాయిలో నిలబెట్టాయని గోపీచంద్ చెబుతున్నాడు.

తాను చాలా ఇంట్రోవర్ట్ అని, ఎక్కువగా మాట్లాడేవాడ్ని కాదని గోపీచంద్ చెప్పుకొచ్చాడు. అది చూసి తనకు చాలా పొగరు అని, యాటిట్యూడ్ అని అనుకునేవారట. అందరివాడు టైంలో చిరంజీవితో పని చేసిన అనుభవం గురించి చెబుతూ.. షాట్ అయిన ప్రతీ సారీ తన వైపు చూసేవారట చిరంజీవి. తన ఫేస్ నవ్వుతూ పెడుతూ సీన్ బాగా వచ్చిందని, చిరాగ్గా పెడితే షాట్ బాగా రాలేదని చిరంజీవి అనుకునేవారట. అలా అందరి వాడు షూట్ చివరి రోజున చిరంజీవి తన మేకప్ రూంకి పిలిచి క్లాస్ పీకాడట. ఏదైనా అనిపిస్తే వెంటనే చెప్పేయాలి.. షాట్ బాగా వస్తే.. వచ్చిందని.. రాకపోతే రాలేదని చెప్పాలి.. నీలో టాలెంట్ ఉందని నువ్వు చాటి చెబితేనే తెలుస్తుంది.. కదా.. ఏదైనా సరే వెంటనే చెప్పేయాలి అని చిరంజీవి సలహాలు ఇచ్చాడట. ఆ తరువాత మళ్లీ వెంటనే స్టాలిన్‌కు పని చేసే అవకాశం గోపీచంద్ మలినేనికి వచ్చిందట. ఆ స్టాలిన్ టైంలో తన మైండ్ సెట్ మారిందట. స్టోరీ డిస్కషన్స్‌లోనూ ఉండేవాడట.. షాట్ బాగా లేకపోయినా.. నచ్చకపోయినా వెంటనే చెప్పేవాడ్ని.. అసలు స్టార్‌ను ఎలా హ్యాండిల్ చేయాలన్న విషయాన్ని అక్కడే నేర్చుకున్నాను అంటూ గోపీచంద్ చెప్పుకొచ్చాడు.

# 'హిట్ 3' అక్కడ ఈరోజే..



నాని హీరోగా నటించిన క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ 'హిట్ 3: ది థర్డ్ కేస్. శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం రేపు మే 1న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా విడుదలకు సిద్ధమవుతోంది. ఇది హిట్ యూనివర్స్‌లో మూడవ సినిమా. నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమాస్, యునానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఆల్రెడీ ప్రమోషనల్ మెటీరియల్ సినిమాకి మంచి హైప్ తీసుకొచ్చింది. ఈ మూవీ ఫస్ట్ షో ఎక్కడ పడబోతోంది? ఏ టైంకి థియేటర్లలోకి వస్తుంది? ఆ వివరాలు..

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'హిట్ 3: ది థర్డ్ కేస్'. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ యాక్షన్ థ్రిల్లర్ లో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. 'హిట్' యూనివర్స్ లో భాగంగా తెరకెక్కిన మూడో చిత్రం కావడంతో ముందు నుంచే అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. దీనికి తగ్గట్టుగానే ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా మరికొన్ని గంటల్లో ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

తెలుగు రాష్ట్రాలలో కంటే ముందుగా ఓవర్ సీస్ లో 'హిట్ 3' షోలు పడబోతున్నాయి. ఈరోజే యూకేలో ప్రీమియర్ షోలు వేస్తున్నారు. భారతీయ కాలమానం ప్రకారం, అమెరికాలో రేపు (మే 1) తెల్లవారుజామున మూడు లేదా మూడున్నర గంటల సమయంలో ప్రీమియర్ షోలు ప్రదర్శించబోతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉదయం 6 గంటలకు బెనిఫిట్ షోలు వేస్తున్నారు. అంటే మన దగ్గర మొదటి ఆట పడే సమయానికే, యూఎస్ ప్రీమియర్ రిపోర్ట్స్ వచ్చేస్తాయి. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ లో నాని సినిమా ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. ఆన్ లైన్ లో టికెట్స్ ఓపెన్ చేసిన వెంటనే హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి.

18 సంవత్సరాల లోపు వయసున్నవాళ్ళు 'హిట్ 3' సినిమా చూడొద్దని మేకర్స్ స్వయంగా ప్రకటించారు. దానికి తగ్గట్టుగానే సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ జారీ చేసింది. 2 గంటల 37 నిమిషాల నిడివితో ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. సినిమాలో మితిమీరిన రక్తపాతం, వైలెన్స్ ఉన్నట్లు సెన్సార్ రిపోర్టుని బట్టి తెలు స్తోంది. కొన్ని అభ్యంతరకరమైన పదాలను మ్యూట్ చేయడంతో పాటుగా రక్తం ఎక్కువగా కనిపించే సన్నివేశాలను డార్క్‌గా చూపించనున్నారు. కాళ్లు, చేతులు, వేళ్లు, మెడ కట్‌చేసే సీన్స్ సినిమాలో ఉన్నాయి.

'హిట్ 1' 'హిట్ 2' సినిమాల్లో మాదిరిగానే, ఓ భయానకమైన సీరియల్ మర్డర్ కేసు చుట్టూ 'హిట్ 3' కథ తిరుగుతుంది. ఈసారి కేసు మరింత మానసిక ఒత్తిడికి గురిచేసేలా, ఫారెన్సిక్ డిటెయిల్స్ లో డీప్‌గా వెళ్ళేలా రూపొందించబడింది. మిస్టరీ, థ్రిల్లింగ్ ఎలిమెంట్లతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. అర్జున్ సర్కార్ అనే పోలీసాఫీస్ రోల్ లో నాని సరికొత్తగా కనిపించబోతున్నారు. అతని బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్, ఇంటెన్స్ యాక్షన్ ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటాయని అంటున్నారు.

హీరోయిన్ శ్రీనిధి శెట్టితో నాని లవ్ ట్రాక్ బాగా వచ్చిందని ఇన్సైడ్ టాక్. అంతటి వైలెన్స్ లోనూ వీరి మధ్య వచ్చే సన్నివేశాలు ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. 'హిట్ 2' హీరో అడివి శేష్ తో పాటుగా ఓ ప్రముఖ హీరో ఈ సినిమాలో స్పెషల్ అప్పీరియన్స్ ఇవ్వనున్నారని వినికిడి. టెక్నికల్‌గా 'హిట్ 3' అత్యాధునిక విఎఫ్ఎక్స్, గ్రిప్పింగ్ నేరేషన్‌తో రూపొందించబడిన చిత్రంగా చెబుతున్నారు. మిక్కి జే మేయర్ బ్యాగ్రౌండ్ స్కోర్, సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ సినిమా మూడ్ కి తగ్గట్టుగా ఉన్నాయని అంటున్నారు. 'హిట్ 3' ఫస్టాఫ్ పాత్రలను ఎస్టాబ్లిష్ చేస్తూ ఇన్వెస్టిగేషన్ యాంగిల్‌లో సాగుతుందట. సెకండాఫ్ లో కథ మరో మలుపు తిరుగుతుందని, 'స్క్విడ్ గేమ్' లాంటి థీమ్ ఉంటుందట. చివరి 30 నిమిషాలు హైలైట్ గా ఉంటుందని, క్లైమాక్స్ ఎపిసోడ్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుందని, సినిమాలో యాక్షన్ సీన్స్ ఫ్రెష్‌గా ఉన్నాయని అంటున్నారు. నాని నెక్ట్స్ లెవల్ పెర్ఫార్మన్స్ ఇచ్చారని తెలుస్తోంది.

# కొండన్న మళ్లీ జుర్రేశాడు భయ్యో!





విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కింగ్డమ్'. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రూపొందుతున్న ఈ సినిమాని మే 30న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తున్నారు. తాజాగా ఫస్ట్ సాంగ్ ప్రోమోని రిలీజ్ చేయడం ద్వారా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేసారు. ఈ రొమాంటిక్ మెలోడీలో విజయ్, భాగ్యశ్రీల మధ్య లిప్ లాక్ సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్డమ్'. టాలీవుడ్‌లో అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌లలో ఈ సినిమా ఒకటిగా నిలిచింది. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయి న్ గా నటిస్తోంది. సమ్మర్ స్పెషల్ గా మే 30, 2025న గ్రాండ్ గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, టైటిల్ టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ లో భాగంగా లేటెస్ట్ గా ఫస్ట్ సింగిల్ ప్రోమోని రిలీజ్ చేసారు.

'కింగ్డమ్' సినిమా నుంచి 'హృదయం లోపల' అనే పాటను చిత్ర బృందం విడుదల చేయనుంది. అంతకంటే ముందుగా తాజాగా సాంగ్ ప్రోమోని సోషల్ మీడియాలో పంచుకున్నారు. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సేలపై ఈ రొమాంటిక్ మెలోడీని షూట్ చేసారు. బీచ్ ఒడ్డున ఇద్దరూ కూర్చొని ఉండగా.. విజయ్ కి భాగ్యశ్రీ ముద్దు పెడుతుంది. 'ఆ వైట్ షర్ట్ తెలిసినట్లు అనిపిస్తే' అని చెప్పగా.. 'అయితే ఆపొద్దేమో' అంటూ మన వీడీ ఘాడమైన లిప్ లాక్ తో రెచ్చిపోయారు. ఈ ప్రోమో ఆడియన్స్ ను ఆకట్టుకుంటోంది. రౌడీ సినిమా అంటే ఆమాత్రం ముద్దులు ఉండాలిలే అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. 'హృదయం లోపల' పాటకి అనిరుధ్ రవిచందర్ బ్యూటిఫుల్ మెలోడియస్ ట్యూన్ ని కంపోజ్ చేసారు. ఫుల్ సాంగ్ రిలీజైన తర్వాత ఇన్స్టెంట్ చార్ట్ బస్టర్ గా మారే అవకాశం ఉంది. సముద్ర తీరాన విజువల్స్ కూడా ఆకర్షణీయంగా ఉన్నాయి. మే 2న ఫుల్ సాంగ్ ని విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ లో 'కింగ్ డమ్' సినిమాని నిర్మిస్తున్నారు.



# అజిత్‌కు ప్రమాదం

అజిత్ కుమార్ పద్మ అవార్డుని తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మ పురస్కారాన్ని అందుకున్నాడు. ఇక ఢిల్లీ నుంచి చెన్నైకి పయనం అవుతున్న టైంలో కాలికి గాయం అయినట్టుగా సమాచారం. ఎయిర్ పోర్టులో అజిత్ అలా కనిపించడంతో అభిమానులు కాస్త ఆందోళన చెందారు. ఎయిర్ పోర్టులో జరిగిన తొక్కిసలాటలో భాగంగా ఈ గాయం జరిగిందని సమాచారం అందుతోంది. తమిళ హీరో అజిత్‌కు ప్రమాదం జరిగింది. ఢిల్లీలో పద్మభూషణ్ అవార్డు అందుకొని తిరిగి చెన్నైకు వచ్చిన సమయంలో ఈ ఘటన జరిగింది. అజిత్ కోసం పెద్ద ఎత్తున అభిమానులు ఎయిర్ పోర్టుకి వచ్చారు. అక్కడ జరిగిన తోపులాటలో భాగంగా అజిత్ కాలికి గాయం అయినట్టుగా సమాచారం. తోపులాటలో అజిత్ కాలికి స్వల్ప గాయమైందని అంటున్నారు. వెంటనే అజిత్‌ను ప్రముఖ హాస్పిటల్‌కు తీసుకెళ్లినట్టు సమాచారం.

అందుకే అంత పెద్ద మొత్తంలో అభిమానులు ఒక్కసారిగా వచ్చారు. దీంతో పరిస్థితి అదుపు తప్పినట్టుగా తెలుస్తోంది. ఇక అజిత్ కుమార్ ఢిల్లీలో తన ఫ్యామిలీతో కనిపించాడు. అజిత్ సాధారణంగా అయితే లో ప్రొఫైల్ మెయింటైన్ చేస్తాడు.. ఎక్కడా బయట ఎక్కువగా ఎక్స్ పోజ్ అవ్వడు.. ఎక్కువగా బయటకు రాడు.. సినిమా ప్రమోషన్స్‌కి అయితే అస్సలు రానే రాడన్న సంగతి తెలిసిందే.

అలా చాలా ఏళ్లకు అజిత్ బయటకు వచ్చాడు. మీడియా కంటికి కూడా చిక్కాడు. ఇక మీడియాతో అజిత్ మాట్లాడిన మాటలు కూడా బాగానే వైరల్ అయ్యాయి. భార్య షాలిని, ఫ్యాన్స్ పెట్టే ట్యాగ్స్ గురించి కూడా మాట్లాడాడు. తన భార్య షాలినీ తన కోసం ఎన్నో త్యాగాలు చేసిందని పొగిడాడు. తాను సాధించిన ఈ సక్సెస్ అన్నింట్లో షాలినికే ఎక్కువ క్రెడిట్స్ ఇస్తానని అజిత్ అన్నాడు. ఇక అభిమానులు, మీడియా పెట్టే ట్యాగుల మీద స్పందించాడు అజిత్. పేరు ముందు పెట్టే ట్యాగులు తనకు నచ్చవని అన్నాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,